ఛత్రపతి శివాజి (త్రికతజయంతి) కళాశాల
(చింతలపాటి బాపిరాజు ధర్మపుండ్ల)
జంగారెడ్డిగూడెం, ప. గో. జిల్లా.
గవర్నమెంటు వారి అనుమతితో ఆంధ్రయూనివర్సిటీ ఎఫిలియేషను షరతుకు లోబడి డిగ్రీ కళాశాల తెరువబడినది. బి.ఎ., బి.కాం. 1వ సంవత్సరం తరగతులలో చేరగోరు విద్యార్థులు వెంటనే దరఖాస్తులు సంపవలెను.
డి శ్రీహరిరాజు, ప్రిన్సిపాల్.

ఉదయం
PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

విజయవాడ
మంగళవారం
10—9—1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. NO. 49

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61
సంచిక : 159
పుటలు : 4
వెల : 25 పైసలు

కంచి ధర్మవరం చీరాల బెంగుళూరు
పట్టుచీరలకు
లక్ష్మీజనరల్ స్టోర్స్ గవర్నరుపేట విజయవాడ-2

అత్యవసర పరిస్థితి కొనసాగింపునకు నిరసనగా లోక్‌సభలో ప్రతిపక్షాల వాకౌట్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9 : అత్యవసర పరిస్థితి కొనసాగింపు పట్ల నిరసనగా నేడు లోక్‌సభ నుంచి కొందరు ఇండిపెండెంట్లు మినహా ప్రతిపక్ష సభ్యులందరూ వాకవుట్ చేశారు.

అత్యవసర పరిస్థితి కొనసాగింపునకు కారణాలను ప్రభుత్వం మార్చి చెబుతున్నదని ప్రతిపక్ష ప్రతినిధులు ఆరోపించారు.

విదేశీ దురాక్రమణ ప్రమాదాన్నెదుర్కొనడానికి తొలుత అత్యవసర పరిస్థితి ప్రకటించబడినది, యిప్పుడు ఆర్థిక యిబ్బందులను కారణంగా చెప్పి దానిని కొనసాగించడం జరుగుతున్నదని వారు అన్నారు.

వాకవుట్ అనంతరం దేశీయ వ్యవహారాల మంత్రి శ్రీ ఉమాశంకర్‌దీక్షిత్ ఒక ప్రకటన చేస్తూ, అత్యవసర పరిస్థితి కొనసాగింపు గురించి అదగబడిన ఒక ప్రశ్నకు ప్రభుత్వం అంతకు ముందు యిచ్చిన జవాబులో చేరంలో ఏర్పడుతున్న తీవ్రమయిన ఆర్థిక పరిస్థితి గురించి ప్రస్తావించడాన్ని వివరించారు.

భద్రతకు సంబంధించిన విషయాలకు, పాకిస్తాన్‌తో సంబంధాలను మామూలు దశకు తెచ్చే కృషి పురోగతికి జవాబులో ప్రధమ ప్రాముఖ్యస్థానం యివ్వబడిందని, కాబినేతలో ఏర్పడివున్న తీవ్రమయిన ఆర్థిక పరిస్థితిని ఎదుర్కొనడానికి కూడాదీనిని ఉపయోగించవచ్చును గనుక ఆర్థిక పరిస్థితిని గురించి జవాబులో ప్రస్తావించడం జరిగిందని ఆయన అన్నారు.

సంస్థాకాంగ్రెసు నాయకుడు శ్రీ ఎస్. ఎస్. మిశ్రా కొద్దిరోజుల క్రిందట ప్రస్తావించిన ఒక అంశానికి సమాధానంగా ఆయన తమ ప్రకటన చేశారు.

దేశీయాంగ మంత్రి ప్రకటన చేసిన వెంటనే శ్రీయుతులుమిశ్రా (సంస్థాకాంగ్రెసు) ఎ. బి. వాజపాయ్ (జనసంఘం) జ్యోతిర్మయి బోసు (మార్క్సిస్టు) మధులిమయే (సో), ఎరాసెజియన్ (డి. ఎం. కె), ప్రొఫెసర్‌హిరేన్ ముఖర్జీ, ఎన్. ఎం. దెవర్డీ (ఉభయులు మితవాద కమ్యూనిస్టులు) అభ్యంతరాలు తెలిపారు.

ఆర్థిక కారణాల దృష్ట్యా అత్యవసర పరిస్థితిని కొనసాగించాలని ప్రభుత్వం కోరినట్లయితే, రాజ్యాంగంలోని 352వ అధికరణం క్రింద జారీ చేసిన ప్రకటనను రద్దు చేసి, 360వ అధికరణం క్రింద ప్రకటన చేయాలని ప్రతిపక్ష సభ్యులు కోరారు.

1971 డిసెంబర్ 3వ తేదీన 352వ అధికరణం క్రింద అత్యవసర పరిస్థితి ప్రకటించిన పరిస్థితులను గురించి దేశీయాంగ మంత్రి ప్రస్తావించారు. 352 అధికరణం చివరిక్లాజు ప్రకారం మరొక ప్రకటన ద్వారా రద్దయేవరకు అత్యవసర పరిస్థితి ప్రకటన అమలులో ఉంటుందని ఆయన తెలిపారు.

జాతి ఆర్థిక ప్రయోజనాలకు భంగకరమయిన సంఘ వ్యతిరేకశక్తుల కార్యకలాపాలను ఎదుర్కొనడానికి దేశరక్షణ నిబంధనలను ప్రభుత్వం ఉపయోగించడం గురించి సభకు ప్రభుత్వం తెలియ జేస్తూనే ఉన్నదని శ్రీ దీక్షిత్ అన్నారు. నిజానికి, మొత్తం ఆర్థిక పరిస్థితికి సంబంధించిన చర్యలు తీసుకొనేటప్పుడు దేశరక్షణ నిబంధనలను ఉపయోగించాలని పార్లమెంట్ సభ్యులలో సహా పెక్కు వర్గాలు సలహా యివ్వడం జరిగిందని ఆయన చెప్పారు. అత్యవసర పరిస్థితి ప్రకటన వల్ల జరిగేది దేశరక్షణ కానవసం. నిబంధనల అమలు కొనసాగింపేగనుక దేశంలో ఏర్పడిన తీవ్రమయిన ఆర్థిక పరిస్థితిని ఎదుర్కొనడానికి దాని వినియోగం గురించి కూడా ఆ ప్రశ్నకు జవాబులో పేర్కొనడం అవసరమని జరిగిందని ఆయన వివరించారు.

"మీ చేతివేళ్ళ నొప్పులు తగ్గాలంటే కొంతకాలంపాటు ప్రపంచ భోత్సవాలకి దూరంగా ఉండాలి మీరు !"

లైసెన్సుల కుంభకోణం: లోక్‌సభ చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9 : లోక్‌సభ వారు, దిగువతి లైసెన్సు కుంభకోణంపై 11 మంది సభ్యులతో కూడిన పార్లమెంటరీ సంఘం దర్యాప్తు జరపాలని కోరుతూ శ్రీ ఎ. బి. వాజ్‌పాయి తెచ్చిన తీర్మానంపై చర్చను ఈ సాయంకాలం 4 గంటలకు ప్రారంభించారు.

రాయలసీమలో పరిశ్రమలకు అవకాశాలు: కేంద్రమంత్రి పాయ్ వివరణ

(స్వకీయ విలేఖరి)

కర్నూలు, సెప్టెంబరు 9 : రాయలసీమలో పరిశ్రమల అభివృద్ధికి విశేషమైన అవకాశాలు ఉన్నాయని కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి శ్రీ టి.ఎ. పాయ్ నేడు ఇచ్చట రాయలసీమ పారిశ్రామిక ప్రగతి ప్రచార కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేస్తూ పేర్కొన్నారు. రాయలసీమ నిజంగా వెనుకబడిన ప్రాంతం కాదనీ, ప్రజలు వెనుకబడిన ప్రాంతంగా భావించుకొంటున్నారనీ శ్రీ పాయ్ అన్నారు.

జిల్లాపరిషత్తు హాలులో జరిగిన యీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అధ్యక్షతవహించారు.

రాయలసీమలో అపారమైన ఖనిజ సంపద గలదనీ, యీ సంపదలో ఎన్ని పరిశ్రమలు అయినా నెలకొల్పవచ్చునని తమ ప్రసంగంలో శ్రీ పాయ్ అన్నారు.

చేనేత పరిశ్రమలకు విదేశాలలో మంచి గిరాకీ ఉన్నదని, చేనేత పరిశ్రమలను అభివృద్ధి చేసి పరిశ్రమలను విదేశాలకు ఎగుమతి చేస్తే విదేశీమారకం అదా అవుతుందని కూడా కేంద్ర మంత్రి అన్నారు. రాయలసీమ వెనుకబడిన ప్రాంతమనే నిస్పృహతో ప్రజలు ఉండకుండా ప్రజలు ఇక్కడ విరివిగా పరిశ్రమలను నెలకొల్పితే యీ ప్రాంతం త్వరలోనే అభివృద్ధి చెందుతుందని శ్రీ పాయ్ సలహా యిచ్చారు.

వ్యవసాయ పరిశ్రమలు బాగా అభివృద్ధి చెందాలనీ సిండికేట్ బ్యాంకుల వంటి బ్యాంకులు యీ పరిశ్రమలకు సహాయం చేయాలని కూడా కేంద్ర మంత్రి అన్నారు.

కడప జిల్లాలో బారైట్స్ ఖనిజం అపారంగా ఉన్నది కాబట్టి రాష్ట్రప్రభుత్వం స్థాపించిన భారీ పరిశ్రమలో యీ ఖనిజాన్ని బాగా ఉపయోగించుకొనవచ్చునని కేంద్ర మంత్రి అంటూ యీ ఖనిజాన్ని విదేశాలకు ఎగుమతి చేయటం తగదని స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి విజ్ఞప్తి

సమావేశానికి అధ్యక్షతవహించిన ముఖ్య

మిగతా 3వ పేజీలో

నిక్సన్‌కు క్షమాభిక్ష : ఫోర్డ్ నిర్ణయంపై అమెరికన్ కాంగ్రెస్ వర్గాల తీవ్ర విమర్శ

న్యూయార్క్, సెప్టెంబర్ 9: వాటర్‌గేట్ వ్యవహారం సందర్భంగా మాజీ అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్‌కు పూర్తి క్షమాభిక్ష ప్రసాదిస్తూ తీసుకున్న నిర్ణయం వల్ల అధ్యక్షుడు గెరాల్డ్ ఫోర్డ్ కాంగ్రెస్ సభ్యులు, రాజ్యాంగ నిపుణులు నుంచి తీవ్ర విమర్శలకు గురి అవుతున్నారు.

ఫోర్డ్ పక్షమైన రిపబ్లికన్ పార్టీ సభ్యులలోనే చాలా మంది ఈ నిర్ణయంతో ఏకీభవించడం లేదు. ఈ నిర్ణయం ద్వారా ఫోర్డ్ వాటర్‌గేట్ వివాదాన్ని మళ్లీ రేకెత్తించవేశారని ఇక్కడ అభిజ్ఞులు భావిస్తున్నారు. అధ్యక్షుడు పదవీ బాధ్యతల ను స్వీకరించిన మొదటి పంద రోజులలోను, కాంగ్రెస్ సభ్యులు , పత్రికల వారు ఆయనను విమర్శించకుండా వుండే మామూలు సంప్రదాయానికి భిన్నంగా ఫోర్డ్ ఇప్పుడు తీవ్ర విమర్శలకు గురి కాగలరని భావించబడుతున్నది.

నిక్సన్ నేరాలన్నింటిని క్షమిస్తూ అధ్యక్షుడు ఫోర్డ్ చేసిన ప్రకటనకు నిరసనగా శ్రీ పోర్డ్ పత్రికా సంబంధాల కార్యదర్శి శ్రీ జె. ఎన్. హెర్‌హెయిస్ట్ తమ పదవికి వెంటనే రాజీనామా చేయడం, ఈ సమస్య పై వివాదాన్ని సూచిస్తున్నది.

శ్రీ నిక్సన్‌కు క్షమాభిక్ష మంజూరు చేస్తూ శ్రీ పోర్డ్ తీసుకున్న చర్యను రిపబ్లికన్ కాంగ్రెస్ సభ్యులలో అధిక సంఖ్యాకులు సమర్థించారు. శ్రీ నిక్సన్ రాజీనామాతోనే లక్ష్యం నెరవేరిందని వారు అభిప్రాయపడ్డారు. కాని డెమొక్రాటిక్ సభ్యులు మాత్రం ఈ చర్యను తీవ్రంగా వ్యతిరేకిస్తూ, దీనివల్ల పెద్ద నేరాలకు గురవారికి ఒక న్యాయం, చిందివారికి మరొక న్యాయంవిధానం అవలంబించినట్లు అవుతుందని విమర్శించారు. లోగడ ఉపాధ్యక్షుడ పదవికి నిక్సన్‌చే నామినేట్ చేయబడిన ఫోర్డ్, ఇప్పుడు ఈ నిర్ణయం ద్వారా తాను కూడా విమర్శలకు గురిఅయే స్థితిని పొందారని కొందరు డెమొక్రాట్లు భావించారు.

ఇప్పుడు ఫోర్డ్ తీసుకున్న నిర్ణయం వల్ల వియత్నాం యుద్ధంలోకి లాగబడకుండా తప్పించుకొని, కెనడాలో ఆశ్రయం పొందిన 200 మంది అమెరికన్‌లకు క్షమాభిక్ష పెట్టే సమస్య ఉత్పన్నం కాగలదని కొందరు సీనియర్ డెమొక్రాట్లు పేర్కొన్నారు.

తీవ్రమైన నేరాలకు సంబంధించిన సమస్యలపై శ్రీ నిక్సన్ నేడు క్షమాభిక్ష మంజూరు చేయగలిగినప్పుడు అంతరాత్మ ప్రబోధం మేరకే వియత్నాం యుద్ధం కోసం సైన్యంలోకి నమోదు చేసుకొనబడకుండా తప్పించుకున్నవారిపట్ల అదే విధంగా ఉదార వైఖరిని ఎందుకు చూపకూడదని వారు వాదిస్తున్నారు.

నిక్సన్ మాజీ సలహాదార్లు హెచ్. ఆర్. హాల్డ్‌మాండ్, ఎర్లిచమన్‌లపై వివారణ కొనసాగించడం ఎంతవరకు సమంజసమని మరి కొందరు ప్రశ్నిస్తున్నారు.

అమెరికన్ పౌర హక్కుల సంఘం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎర్లనీర్ దీనిపై తీవ్రముగా వ్యాఖ్యానిస్తూ, పోర్డ్ సూత్రం కనుక బర్గ్‌లో అమలు జరిపితే, నాజీ నాయకులను పదిలేసి, వారి పథకాలను అమలు జరిపిన వారిపై మాత్రమే వివారణ జరిపవలసి వుండేది అని అన్నారు.

వైట్‌హౌస్ పత్రికా సంబంధాల కార్యదర్శి రాజీనామా

అధ్యక్షుడు పోర్డ్‌చే ప్రప్రథమంగా నియమించబడిన వైట్‌హౌస్ పత్రికా సంబంధాల కార్యదర్శి శ్రీ టెర్‌హోస్ట్ నిన్న తమ పదవికి రాజీనామా చేశారు. మాజీ అధ్యక్షుడు నిక్సన్ నేరాలను పోర్డ్ పూర్తిగా క్షమించినందుకు తన వ్యతిరేకతను తెలుపుతూ ఆయన రాజీనామా చేశారు.

అంతరాత్మ ప్రబోధం కారణంగా వియత్నాం యుద్ధం నుంచి తప్పించుకున్నవారు వాటర్‌గేట్ వ్యవహారంలో సంక్షోభానికి గురి అయిన నిక్సన్ సహోదరులకు ఈ విధంగా క్షమాభిక్ష మంజూరు చేయకుండా నిక్సన్ నేరాలను క్షమించడాన్ని తాను సమర్థించజాలనని ఆయన అన్నారు.

శ్రీ టెర్‌హోస్ట్ తనతో ఏకీభవించకపోవడాన్ని తాను అర్థం చేసుకొనగలనని, కాని దేశ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని తాను ఈ నిర్ణయం తీసుకున్నానని శ్రీ పోర్డ్ అన్నట్లు తెలుస్తున్నది.

52 సంవత్సరాల వయస్సు గల శ్రీ టెర్‌హోస్ట్ శ్రీ పోర్డ్‌కు చిరకాల మిత్రుడు. ఆయన డెట్రాయిట్ న్యూస్ వాషింగ్టన్ కార్యాలయం అధిపతిగా లోగడ నిర్వహిస్తూ వచ్చిన తన ఉద్యోగాన్ని తిరిగి స్వీకరిస్తారు.

ప్రభుత్వ-ప్రయివేట్ రంగాలలో వేతనాల పరిమితి: యు. పి. ముఖ్యమంత్రి సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 9: ప్రభుత్వ, ప్రయివేటు రంగాలలో ఉద్యోగులు, కార్మికుల జీతాలలో గత వ్యత్యాసాలను తొలగించడానికి కనిష్ఠ, గరిష్ఠ పరిమితులను నిర్ణయించాలని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ ఇవాళ ఉదయం ఇక్కడ సూచించారు.

రాష్ట్ర ఐ. ఎన్. టి. యు. సి. కార్యాలయంలో కెమికల్ వర్క్స్ యూనియన్ ఏర్పాటు చేసిన "నేటి భారత దేశంలో కార్మిక సంఘ నిర్మాణం" అనే అంశంపై జరిగిన గోష్ఠిని శ్రీ బహుగుణ ప్రారంభిస్తూ, ప్రయివేట్ పరిశ్రమలలో విపరీతమైన వేతనాలు చెల్లించడం సమంజసంగా లేదని, కేవలం సన్నిహితులకు ఎక్కువ వేతనాలు ఇచ్చి నియమిస్తున్నారని అన్నారు. వేతనాల అరాచకం తొలగించాలని ఆయన అన్నారు.

గోష్ఠికి శ్రీ కె. ఎం. ఖాన్ అధ్యక్షత వహించారు.

శ్రీ బహుగుణ తమ ప్రసంగం కొనసాగిస్తూ ఉత్పత్తి పెరిగితే ధరలు ,ద్రవ్యోల్బణం తగ్గగలదని అన్నారు.

పరిశ్రమలలో కార్మికులకు కనీస పనికి కనీస వేతనం నిర్ణయించాలని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలోని మూడు శాతం కార్మికులు మాత్రమే కార్మిక సంఘాలుగా ఏర్పడి ప్రయోజనం పొందుతున్నారన్నారు. రిక్షా డ్రయివర్‌నుండి వ్యవసాయ కార్మికుని వరకు కార్మిక సంఘంగా ఏర్పడేటట్లు చూడాలని ఆయన ఉద్బోధించారు.

ఆక్రమ నిల్వలను వెలికి తీయడంలో, బ్లాక్ మార్కెట్‌దారులను పట్టి వేయడంలోను, గుప్త ధనాన్ని వెలికి తీయడంలోను కార్మిక సంఘాలు దోహదంచేసే చేయాలని ఆయన కోరారు.

పరిశ్రమలు అదనపు ఉత్పత్తిపై లాభార్జించే లాభాలలో మూడింట రెండు పాళ్లు కార్మికులకు ఇవ్వాలని, మిగిలిన మొత్తాన్ని పరిశ్రమ అభివృద్ధికి వినియోగించాలని ఆయన సూచించారు.

రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాస్ ప్రసంగిస్తూ, పారిశ్రామిక శాంతి పరిరక్షణ, అధికోత్పత్తి సాధనకు పదేళ్లపాటు సమ్మెలు, లాకవుట్‌లపై మారిటోరియం ప్రకటించాలని సూచించారు. ఉత్పత్తికి దోహదం చేసే విధానాలను కార్మిక సంఘాలు చేపట్టాలని ఆయన కోరారు. గత 6, 7 మాసాలుగా ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక శాంతి కొనసాగుతున్నందుకు ఆయన హర్షం వ్యక్తం చేస్తూ, అందుకు దోహదం చేస్తున్న అన్ని వర్గాల కార్మిక నాయకులకు కృతజ్ఞత తెలియజేశారు. పరిశ్రమలలో పలు కార్మిక సంఘాలు ఏర్పడడాన్ని శ్రీ లక్ష్మణదాస్ విమర్శించారు. కార్మికుల సంక్షేమం కార్మిక సంఘాల లక్ష్యం కావాలని, వాటిలో రాజకీయ ప్రమేయం తగదని ఆయన చెప్పారు.

సభాధ్యక్షుడు, నేషనల్ వోమికర్‌వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ కె. ఎం.ఖాన్ మాట్లాడుతూ, బోనస్ నుంచి కార్మికులు నిర్బంధ పొదుపు పాటించాలని ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్ పట్ల విచారం వ్యక్తం చేశారు.

శాసనసభ ఉప సభాపతి శ్రీ సయీద్ రహ్మాత్‌ఆలి ప్రసంగిస్తూ భారతదేశ కార్మిక కోద్యమచరిత్రను వివరించారు.

భజనలు చేస్తూవుండగా కూలిపోయిన ఆలయభవనం

భండ్వా (ఎం. పి.), సెప్టెంబరు 9: జనగర్ధ్ గల రామ్‌గంజాలో పది గుడిసెల మధ్య ఆలయంతోవున్న ఒక పాత ఇల్లు పడిపోవడంతో తొమ్మిదేండ్ల బాలిక చనిపోయింది. 16 మంది తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ముగ్గురు పరిస్థితి తీవ్రంగా వుంది. 50 మంది భక్తులు, అందులో సాధువులుండి స్త్రీలు, పిల్లలు ఆలయంలో భజనలు చేస్తూ వుండగా ఈ ప్రమాదం సంభవించింది.

రైల్వే రవాణా చార్జీల పెంపుదల నుంచి ఉప్పు, బెల్లం మినహాయింపు : అనుబంధ పద్దులకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9 : రైళ్లలో సరుకు రవాణా చార్జీల పెంపుదల నుండి ఉప్పు, బెల్లంలను మినహాయించినట్లు, రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నేడు లోక్‌సభలో ప్రకటించారు.

రైల్వే అనుబంధ పద్దులపై సభలో జరిగిన చర్చకు మంత్రి శ్రీ మిశ్రా నేడు సమాధానం చెప్పారు. కోత తీర్మానాలన్నింటిని తిరస్కరించి సభవారు పద్దులను ఆమోదించారు.

సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులందరికీ తిరిగి ఉద్యోగాలు యివ్వాలని కోరుతూ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎస్.ఎం. బెనర్జీ ఒక కోత తీర్మానం ప్రతిపాదించి దానిపై వోటింగ్ జరగాలని పట్టుబట్టారు. ఉద్యోగులందరికీ తిరిగి ఉద్యోగాలివ్వటమనే సార్వత్రిక విధానం అనుబంధించటం అసాధ్యమని శ్రీ మిశ్రా స్పష్టం చేశారు.

1961—62 నుండి యిప్పటివరకు రైల్వేల నిర్వహణ ఖర్చులు 370.3 శాతం పెరగగా ప్రయాణికుల చార్జీలను 1827 శాతం, సరుకు రవాణా చార్జీలను 181.2 శాతం మాత్రమే పెంచినట్లు మంత్రి తమ ప్రసంగంలో వివరించారు. రైల్వేలకు అవసరమైన బొగ్గు, నూనె, విద్యుత్, సిమెంటు, ఉక్కు, మొదలైన వాటి ధరలు పెరగటం చేత నిర్వహణ ఖర్చులు పెరిగినట్లు మంత్రి పేర్కొన్నారు. 1973—74, 1974—75 సంవత్సరాలలో రైల్వేలలో ఉద్యోగుల నిబంధనం మేరకు పని, ఆందోళనలు, సమ్మెలు, నెమ్మదిగా పని చేయటం మొదలైనవాటి వలన రైల్వే శాఖకు జెబ్బ తగిలినట్లు మంత్రి అన్నారు. ఈ సంవత్సరం రైల్వేలకు 114.79 కోట్లు లోటు ఉంటుందని ఆయన అంచనా వేశారు.

మంత్రి జవాబు తరువాత సభవారు ఆయా అనుబంధ పద్దులను ఆమోదించారు.

రైల్వే చట్టం సవరణ అవసరం వున్నదనీ, చేయదగు మార్పులపై ఛస్తుడు పరిశీలన జరుగుతోందనీ శ్రీ మిశ్రా అన్నారు.

బీహార్‌లో రైల్వేమంత్రి పుత్రుడు, ఆయన వధువు వుండటంకోసరం ఒక డాబా బంగళాను ప్రత్యేకంగా ఎయిర్ కండిషన్ చేయించారన్న శ్రీ రామావతార్ శాస్త్రి (కమ్యూ) ఆరోపణను శ్రీ మిశ్రా తిరస్కరిస్తూ తమ పుత్రుడు మంత్రి హోదాలో ఆ డాబా బంగళాలో వున్నారని అన్నారు.

గ్రోమికోతో స్వరణ్‌సింగ్ చర్చలు

మాస్కో, సెప్టెంబరు 9 : భారత్ విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు సోవియట్ విదేశాంగ మంత్రి శ్రీ ఆండ్రి గ్రోమికోతో చర్చలు ప్రారంభించారు.

అంతర్జాతీయ సమస్యలపైన, ముఖ్యంగా సమితి సర్వప్రతినిధి సభ ముందు చర్చకు వచ్చే అంశాలపైన, ఉభయ దేశాలకు ఆసక్తికరమైన విషయాలపైన వీరు ఒకరి అభిప్రాయాలు మరొకరు తెలుసుకొన గలరని తెలుస్తున్నది.

ఈ చర్చలలో శ్రీ స్వరణ్‌సింగ్‌తో పాటు భారత రాయబారి శ్రీ ఛెల్వాంకర్, విదేశాంగ శాఖలో సంయుక్త కార్యదర్శి శ్రీ ఎన్. పి. జైన్ ప్రభృతులు పాల్గొన్నారు.

సోవియట్ యూనియన్ తరపున ఉప విదేశాంగ మంత్రి లియొనిడ్ ఇల్యిచెవ్, భారత్‌లో రష్యా రాయబారి మాల్టసెవ్ ప్రభృతులు పాల్గొన్నారు.

—:o:—

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9 : భారత్ నుంచి 1974—75 మొదటి నాలుగు నెలలలోపు గత ఏడాది ఇదే కాలంలోకంటే హెచ్చు(44.5 శాతం) ఎగుమతులు జరిగాయి.

బంజారాహిల్స్ చెరువులో యువతి మృతదేహం

హైదరాబాద్, సెప్టెంబరు 9: ఇక్కడ బంజారాహిల్స్ చెరువులో నేడు 20 సంవత్సరాల యువతి మృతదేహాన్ని కనుగొన్నారు. మృతదేహం ప్రక్కన ఒక పర్సు దొరికింది. మృతదేహాన్ని పరీక్షకు పంపారు. ఆ యువతి ఎవరో గుర్తించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

మకారియోస్‌తో గ్రీక్ విదేశాంగమంత్రి చర్చలు

జెనీవా, సెప్టెంబరు 9: గ్రీక్ విదేశాంగ మంత్రి జార్జి మవ్రాస్, ఆర్చిబిషప్ మకారియోస్‌తో ఎనిమిది గంటల సేపు చర్చలు జరిపారు. అనంతరం ఆయన పత్రికా విలేఖలంతో మాట్లాడుతూ, సైప్రస్ సమస్యను ఐక్యరాజ్య సమితి ముందు ప్రస్తావించాలన్న ఉమ్మడి వైఖరి విషయంలో తాము అంగీకారానికి వచ్చినట్లు చెప్పారు.

సైప్రస్ సమస్యా పరిష్కారం విషయమై అంగీకారానికి వచ్చారా? అని ప్రశ్నించగా, నిర్దిష్టమైన పరిష్కారానికి రాలేదని సమితి సర్వ ప్రతినిధి సభకు ఈ అంశాన్ని తీసుకువెళ్లాలన్న ఉమ్మడి వైఖరి విషయంలో అంగీకారానికి వచ్చామని ఆయన చెప్పారు.

భారత్-పాక్ సంబంధాల మెరుగుకుకృషి: పునఃప్రారంభ పైనట్లు భుట్టో

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9 : భారత అణుశక్తి పరీక్షవల్ల అవరోధాలు కలిగినప్పటికీ, భారత, పాకిస్తాన్ దేశాల మధ్య సంబంధాలను మామూలు పరిస్థితికి తీసుకువచ్చే కార్యక్రమం పునఃప్రారంభం అవుతున్నదని శ్రీలంక ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకేకు పాకిస్తాన్ ప్రధానమంత్రి శ్రీ భుట్టో తెలిపారు.

శ్రీమతి సిరిమావో ఐదురోజులపాటు పాకిస్తాన్‌లో అధికార పర్యటన జరిపిన అనంతరం నేడు విడుదల అయిన సమిష్ట ప్రకటనలో శ్రీ భుట్టో పై అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు రేడియో పాకిస్తాన్ ప్రసారం చేసింది.

భారతదేశంతో పాకిస్తాన్ సంబంధాల చరిత్రను శ్రీమతి బండారనాయకేకు శ్రీ భుట్టో వివరిస్తూ, కాశ్మీర్ వివాదంపై భారతు సరిష్కారం నుంచి ఉభయ దేశాలమధ్య సుస్థిర శాంతి స్థాపనకు పద్దతులను గురించి భారత, పాకిస్తాన్ దేశాలు సిమ్లా ఒప్పందం ప్రకారం క్రమంగా చర్చించగలవని చెప్పారు.

తమ ఇటీవలి బంగ్లాదేశ్ పర్యటనమగురించి కూడా శ్రీ భుట్టో ఆమెకు వివరించి, పరస్పర అవగాహనకు, రాజీకి యీ పర్యటన దోహదం చేసిందన్నారు.

అగ్రగామ్యాల మధ్య పోటీ నుంచి విముక్తి చేసి, హిందూ మహాసముద్రాన్ని శాంతిమండలంగా ఏర్పాటు చేయాలన్న శ్రీలంక ప్రతిపాదనపై జరిగిన అభివృద్ధిపట్ల ప్రధానమంత్రులుభయులూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. దక్షిణాసియాను అణుశక్తి రహితమండలం చేయాలని వచ్చే సమితి సర్వసభ్య సమావేశంలో కోరాలని పాకిస్తాన్ నిర్ణయించుకున్నట్లు కూడా ఆమెకు శ్రీ భుట్టో తెలిపారు.

సరిహద్దు సమస్యపై చైనా—రష్యా చర్చలు

మాస్కో, సెప్టెంబరు 9 : సోవియట్ రష్యా—చైనా సరిహద్దు సమస్యపై సంప్రతింపుల పునరుద్ధరణకు తాను సాధ్యమయినంత త్వరలో పెకింగ్ వెడుతున్నట్లు రష్యా విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ లియొనిడ్ ఇల్యిచెవ్ ఇక్కడ భారతీయ పత్రికా విలేఖరులకు చెప్పారు.

ఈ చర్చలు చాలా క్లిష్టమైనవని, ఉభయపక్షాలు తమ తమ వైఖరులను సమర్థించుకుంటూ వస్తున్నవని ఆయన అన్నారు.

తమ దేశానికి చైనాకి 7500 కిలోమీటర్ల పొడవునా సరిహద్దు కలదని ఆయన చెప్పారు. ఈ సంప్రతింపులు ప్రారంభమై అయిదేళ్లయినా ఉభయపక్షాలు ఇంత వరకు సరిహద్దుశాఖ సమస్యకై చర్చను ప్రారంభించలేదని ఆయన అన్నారు.

స్వల్ప సంఘటనలు మినహాయిస్తే మొత్తం మీద సరిహద్దులో పరిస్థితి ప్రశాంతంగానే ఉన్నదని ఆయన చెప్పారు.

—:o:—

మద్రాసుకు ప్రధాని రాక

మద్రాసు, సెప్టెంబరు 9: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఢిల్లీ నుంచి నేటి మధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు. ఆమె రెండు రోజులు ఇక్కడ వుంటారు.

అక్టోబర్ 3 నుంచి రైళ్లు, బస్ సర్వీసుల స్తంభన : బీహార్ ప్రజలకు జయప్రకాష్ విజ్ఞప్తి

పాట్నా, సెప్టెంబర్ 9: రైళ్లు, బస్సులు, తపాలా సర్వీసులను, ప్రభుత్వ కార్యాలయాలలో కార్యకలాపాలను , అక్టోబర్ 3 నుంచి పూర్తిగా స్తంభింప జేయవలసినదిగా సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాష్ నారాయణ్ బీహార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ జయప్రకాశ్ నిన్న తూర్పు పాట్నాలోని గాంధీసరోవర్ వద్ద బహిరంగ సభలో మాట్లాడుతూ "అక్టోబర్ నుంచి బీహార్ గుండా రైళ్ల ప్రయాణం చేయవు. రోడ్లపై బస్సులు తిరగవు. సచివాలయం నుంచి అన్ని ప్రభుత్వ కార్యాలయాలలోను కార్యకలాపాలు స్తంభించి పోతాయి. దుకాణాలు తెరవబడవు" అన్నారు. బీహార్ ప్రభుత్వం పతనం కావడానికి ఈ విధంగా ఒక వారం చేస్తే చాలు అన్నారు.

బీహార్ శాసన సభ రద్దు, ప్రస్తుతమంత్రి వర్గ రాజీనామా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధికి ప్రతిష్టకు సంబంధించిన సమస్యలయ్యాయనీ, అయితే తమకెవ్వరితోనూ విరోధం లేదనీ, కేంద్రం అనుసరిస్తున్న తప్పుడు విధానాలకు తాము వ్యతిరేకులమనీ చెప్పారు.

దిగువతి లైసెన్సుల కుంభకోణం పై పార్లమెంటరీ దర్యాప్తుకు విముఖత చూపుతున్నందుకు కేంద్రాన్ని ఆయన విమర్శించారు. తాము అనేకితిని గురించి ఎప్పుడు మాట్లాడినా నిర్దిష్టమైన విషయాలు చెప్పమని శ్రీమతి గాంధి అంటున్నారనీ, ఇది స్పష్టమైన అరోపణ కాబట్టి ఈ విషయమై దర్యాప్తుకు ప్రధాని ఎందుకు అంగీకరించరాదో అర్థం కావడం లేదని అన్నారు.

బీహార్ శాసన సభ రద్దు, ప్రస్తుతమంత్రి వర్గ రాజీనామా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధికి ప్రతిష్టకు సంబంధించిన సమస్యలయ్యాయనీ, అయితే తమకెవ్వరితోనూ విరోధం లేదనీ, కేంద్రం అనుసరిస్తున్న తప్పుడు విధానాలకు తాము వ్యతిరేకులమనీ చెప్పారు.

యువకులకు జయప్రకాశ్ సలహా : పార్లమెంటులో తీవ్ర వాగ్వివాదం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9: బీహార్‌శాసన సభ్యత్వానికి రాజీనామా చేయటానికి నిరాకరించే శాసన సభ్యులను చెంప దెబ్బ కొట్టమనేంతగా యువకులకు సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్‌నారాయన్ సలహా యిచ్చారన్న వార్తపై నేడు లోక్‌సభలో కాంగ్రెసు, మార్క్సిస్టు సభ్యుల మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ ప్రియరంజన్ దాస్ మున్షీ ప్రసంగిస్తూ, శ్రీ జయ

గంటల పంచాంగం

శ్రీఆనందనామసం. అధికభాద్రపద బ. నవమి:

1974వసం. సెప్టెంబరు 10మంగళవారం మంగ: బ. నవమి: రా. 3.03, వృశ్చిక: సా. 5.27, వర్జ్యం: రా. 1.23 మొదలు 2.54 వరకు.

1974వ సం. సెప్టెంబరు 11 బుధవారం బుధ: బ. దశమి: రా. 12.43. అర్ద్ర: సా. 4.06. వర్జ్యం: రా. 3.09 మొదలు 4.37 వరకు.

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు

(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరపరి యాప్రియము తన మనంబునకు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మవిధముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామసం. అధికభాద్రపద బ. నవమి.
మంగళవారం

బొగ్గు పరిశ్రమ పరిస్థితి

—:o:—

పెట్రోలు కొరత మొదలయిన తరువాత ఇంధనంగా బొగ్గు ప్రాముఖ్యత పెరుగుతోంది. పెట్రోలు వాడవి సందర్భాలలో కూడా ఈ పదార్థం ప్రాముఖ్యత తక్కువ ఏమీ కాదు. భారతదేశం బొగ్గు పరిశ్రమ విషయంలో ఎంతశ్రద్ధ చూపితే అంత మంచిది. 1971 లో కోకింగ్‌బొగ్గు పరిశ్రమ,1973లో ఇతరరకం బొగ్గు పరిశ్రమ జాతీయం అయ్యాయి. జాతీయం అనంతరం బొగ్గు పరిశ్రమ పరిస్థితి సంతృప్తికరంగా లేకపోవటంలో ఆశ్చర్యంలేదు. ఈఏడు మొత్తం ఉత్పత్తి సుమారు 850 లక్షల మెట్రిక్ టన్నులు ఉండవచ్చునని అంచనాలు వెయ్యబడుతున్నాయి. ఉత్పత్తి 950 లక్షల మెట్రిక్ టన్నులుండని అధికారులు ఎదురుచూసారు. 1978-79 కి ఉత్పత్తి 1412 లక్షల మెట్రిక్ టన్నులుండని ప్రణాళికా సంఘం వారు ఆశిస్తున్నారు. ఈ లక్ష్యం నెరవేరే సూచనలు కనిపించటంలేదు. ఇటీవల కేంద్ర ఉక్కు, గనులమంత్రి శ్రీ కె. డి. మాలవీయ బొగ్గు తక్కువ తగ్గురుకావటంచేత ఉక్కు తయారీ 51 శాతానికి పడినట్లు రాజ్యసభలో ప్రకటించారు. 1971 డిసెంబరులో ఒక "మాన్‌సీప్టు" ఉత్పత్తి అంకె 0.67 ఉంటే 1974 ఏప్రిల్‌కి ఇది 0.55 కి తగ్గిపోయిందని తెలుస్తోంది. జాతీయం అయినప్పుడు 925 గనులు ఉండగా,1973 ఆగస్టులో 566 మాత్రమే పని చేస్తున్నాయట. బొగ్గు కొరత తీవ్రంగా ఉన్నప్పటికీ ప్రభుత్వసంస్థలు ఉత్పత్తిని అశ్రద్ధ చేస్తున్నాయని ఈ అంకెలు తెలుపుతున్నాయి. అయితే ప్రణాళికలో ఈ పరిశ్రమమీద రు. 1000 కోట్లు పెట్టుబడి జరుగాలి. ప్రస్తుతం కనిపిస్తున్న ధోరణులు మారకపోయినట్లయితే ఇంత పెట్టుబడి ఎదురుచూసినంతగా ఫలించదని నిస్సందేహంగా చెప్పవచ్చు. తయారయ్యే మొత్తం సంగతి ఇలాగ ఉండగా, బొగ్గు వెలలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయి జాతీయం అయిన తరువాత ప్రభుత్వరంగం కర్మాగారాలకి సరఫరా అయిన కొకింగ్ బొగ్గు వెలలు 57.04 శాతం నుంచి 104.97 శాతం దాకా అధికం అయినట్లు కేంద్ర ఉక్కు, గనుల శాఖ ఉపమంత్రి శ్రీ హాన్‌డ రాజ్యసభలో అన్నారు. అయినప్పటికీ బొగ్గుపరిశ్రమ నష్టాలకి గురిఅవుతున్నట్లు అధికారులు ప్రకటిస్తున్నారు.

ఉర్దూ బోధనా పాఠశాలల అభివృద్ధి : ప్రభుత్వ నిర్ణయం

వీరాల, సెప్టెంబరు 9 : ఉర్దూ మాతృభాషగాకల పదిమంది విద్యార్థులు ఎక్కడ ఉంటే, అక్కడ ఉర్దూ పాఠశాలను నెలకొల్పాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిన దని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ ఇబ్రహీం అలీ అన్వారీ చెప్పారు.

వాక్స్ బోర్డులు సమర్థవంతంగా పని చేయడానికి, వాటి నిధుల రక్షణకు వీలుగా వాక్స్ చట్టాన్ని సవరించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరినట్లు ఆయన తెలిపారు.

ఆంధ్ర ముస్లిం సోషలిస్టు పోరం ఆధ్వర్యాన గుంటూరు, ప్రకాశంజిల్లాల బోనర్ మహాసభ నిన్న బాపట్లలో జరిగింది. ఈ సభలో మంత్రి శ్రీ అన్వారీ ప్రసంగిస్తూ పై విధంగా చెప్పారు.

శాసనసభ్యుడు శ్రీ నాజర్‌బేగ్ ఈ మహాసభకు అధ్యక్షత వహించారు.

శ్రీ ఎన్.జి. రంగా మాట్లాడుతూ శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటించిన సౌకర్యాల విధానాలను నీరుగార్చే అధికారులపై అధికారుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

తాము అల్పసంఖ్యాకులమన్న భావం ముస్లిములలో ఉండరాదని శ్రీ అన్వారీ కూడా తన మంత్రిత్వ శాఖ రాష్ట్రాలపాలనతో పాటు ముస్లింల పురోభివృద్ధికి కూడా కృషి చేయాలని శ్రీ రంగా విజ్ఞప్తి చేశారు.

బలహీనవర్గాలకు ఇస్తున్న రాయితీలు ముస్లింలకుకూడా వర్తింపజేయాలని గుంటూరుజిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ కాసు వెంకటరెడ్డి కోరారు. ఈ సభలో శాసన సభ్యుడు శ్రీ కోన ప్రభాకరరావు, షేక్ మహబూబ్, వి. ఎల్. సుందరరావు, ఎన్. బోసు, ప్రభృతులు ప్రసంగించారు.

ఉర్దూ పాఠశాలలు ముస్లిం పాఠశాలలుగా పేర్కొనాలని కాసనిళలోను, పార్లమెంటులోని ముస్లింలకు జరాభారమన్నారు బట్టి, తగిన ప్రాతినిధ్యం లభ్యాలని, అంత్రిమంత్రివర్గములో ముస్లిములు మరిన్నిస్థానాలు ఉండాలని, విద్యా ఉద్యోగవకాశాలు పెంచాలని ఈ మహాసభ తీర్మానాలు చేసింది.

రాష్ట్ర మహాసభలు త్వరలో జరపాలని మరో తీర్మానం చేసింది. ముస్లింలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. (స్వ.ని.)

ఏథెన్స్, సెప్టెంబరు 9 : న్యూయార్క్ వెడుతున్న ట్రాన్స్‌వరల్డ్ ఎయిర్‌లైన్స్ వారి జెట్ విమానం నిన్న గ్రీసుకు సమీపంలో అదృశ్యమయినట్లు సముద్రంలో కూలిపోయింది. విమానంలో వున్న 88 మంది దుర్మరణం పాలయినారు.

భారత్‌కు యురేనియం సరఫరా ఆగలేదు : అమెరికా ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబరు 9 : భారత్‌కు యురేనియం సరఫరాను నిలిపివేసినట్లు 'న్యూయార్క్ టైమ్స్' పత్రిక ప్రచురించిన వార్త నిజంకాదని అమెరికా అణుశక్తి సంఘం అధ్యక్షుడు డాక్టర్ డిక్సీలీ నిన్న ఒక ప్రకటనలో తెలియజేశారు.

అణుశక్తి సంఘం అధికారులు తెలిపిన సమాచారం అధారంగా 'న్యూయార్క్ టైమ్స్' మొన్న పై వార్తను ప్రకటించింది.

భారత్‌కు యురేనియం సరఫరాను అమెరికా నిలిపివేయలేదని, భారత్‌లో వున్న అణుశక్తి రియాక్టరు నిర్వహణకు అవసరమైన ఇంధనాన్ని ఉత్పత్తి చేస్తున్నదని అమెరికా పంపే యురేనియంను ఇందుకు మాత్రమే వినియోగించాలన్న ఒప్పందం కలదని డాక్టర్ డి పేర్కొన్నారు.

—:o:—

బ్యాడ్మింటన్‌లో భారత్‌కు కాంస్య పతకం

మెల్బోర్న్, సెప్టెంబరు 9 : ఇక్కడ జరుగుతున్న ఆసియా ఆటల పోటీలలో బ్యాడ్మింటన్ (పురుషుల విభాగం)లో భారత జట్టు నిన్న కాంస్య పతకాన్ని సంపాదించుకొన్నది.

భారత జట్టు పాకిస్తాన్ జట్టును 3—0 స్కోరుతో ఓడించింది.

జాకీ జట్టులో భారత జట్టు నిన్న జపాన్‌ను 3—0 స్కోరుతో ఓడించింది.

వారిచేతిలో కువైట్ జట్టును భారత జట్టు 3—0 స్కోరుతో ఓడించింది. 15—4, 15—2, 15—6 పాయింట్లతో కువైట్‌పై భారత్‌కు ఒక గంట కాలంలోనే విజయం లభించింది.

వెండి, బంగారం ధరలు

సెప్టెంబరు 9:

బంబాయి మార్కెట్		
వెండి రెడి	రు.	1032 00
బంగారం	రు.	502 00
కలకత్తా మార్కెట్		
వెండి రెడి	రు.	1005 00
హైదరాబాద్ మార్కెట్		
వెండి 1 కేజీ	రు.	1000 00
„ 10 గ్రాములు	రు.	10 50

నిక్సన్‌కు క్షమాభిక్ష

వాషింగ్టన్, సెప్టెంబరు 9 : రిచర్డ్ నిక్సన్‌కు క్షమాభిక్ష లభించింది.

అమెరికా అధ్యక్ష పదవిలో ఉన్నప్పుడు రిచర్డ్ నిక్సన్ చేసిన అన్ని నేరాలను పూర్తిగా క్షమించామని అధ్యక్షుడు ఫోర్డ్ నిన్న ప్రకటించారు. నిక్సన్‌కు ఇప్పుడు పూర్తి స్వేచ్ఛ లభించింది.

వాటర్‌గేట్ ఉదంతం పర్యవసానంగా నిక్సన్ వెంటనే రోజుల క్రితం అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు.

అమెరికాలో జరిగిన ఒక విషాద ఉదంతం కొనసాగడానికి ఇదులు ఎవరో ఒకరు, ఎక్కడో ఒక చోట దాని అంతం చేయడం, సముచితమని తాను భావించానని చివరకు తానే ఆ పని చేయగలవన్న నిర్ణయానికి వచ్చానని ఆయన తెలిపారు.

1969 జనవరి 20వ తేదీనుంచి 1974 ఆగస్టు 9వ తేదీ వరకు నిక్సన్ చేసిన నేరాలను క్షమిస్తున్న ప్రకటన ఫోర్డ్ నిన్న సంతకం చేశారు. గత ఆగస్టు 9వ తేదీనే నిక్సన్ రాజీనామా చేశారు.

ఈ ప్రకటనను విడుదల చేసేందుకు విలేకరులను 'వైట్‌హౌస్'కు హుటాహుటిని పిలిపించారు.

ఈ ప్రకటన ఫలితంగా నిక్సన్‌పై ఏ న్యాయస్థానంలోను ఇకనుంచి ఎలాంటివిచారణ జరగదు.

శ్రీ నిక్సన్‌కు న్యాయం చేకూరడానికి పెక్కండ్లు పట్టవచ్చునని ఈ లోగా అమెరికన్ ప్రజల మనస్సులలో ఇప్పుడున్న భావానికి సుస్థిరరూపం ఏర్పడవచ్చునని, ప్రభుత్వ సంస్థల నిజాయితీని దేశంలోను విదేశాలలోను మరోమారు నమలుచేసే ప్రమాదం ఏర్పడవచ్చునని, అవాంఛనీయమయిన దోరణులు తలఎత్తవచ్చునని శ్రీ ఫోర్డ్ పేర్కొన్నారు.

శ్రీ నిక్సన్‌కు చట్టం ప్రకారం సరిఅయిన అవకాశం ఇవ్వలేదని చివరిలో న్యాయస్థానాలు ప్రకటించవచ్చునని, చరిత్ర తీర్పు కూడా అసంపూర్తిగా వుండవచ్చునని ఆయన అన్నారు. ఈ పీడకలలను కొనసాగనివ్వ వీలు లేదని తన అంతరాత్మ స్పష్టంచేసిందని ఆయన చెప్పారు. ఈ అధ్యాయాన్ని లాంచన ప్రాయంగా ముగింపజేయడానికి దేశాధ్యక్షుని నిగా తనకుమాత్రమే అధికారం వున్నట్లు కూడా తన అంతరాత్మ ప్రబోధించినదని ఆయన అన్నారు.

శ్రీ నిక్సన్ ఆయన కుటుంబం ఇప్పటికే బాధలు అనుభవించారని ఈ బాధలను ఇక కొనసాగనీయరాదనే అభిప్రాయంతోనే శ్రీ నిక్సన్‌కు "క్షమాభిక్ష"ను ప్రసాదించాలని తాను నిర్ణయించానని శ్రీ ఫోర్డ్ వివరించారు.

కాంగ్రెసు నాయకుల పాదయాత్ర కార్యక్రమం

హైదరాబాద్, సెప్టెంబరు 9: గాంధి జయంతి— అక్టోబరు 2 — నుండి వారం రోజులపాటు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు నాయకులు పాదయాత్ర జరిపి వారి వారి నియోజకవర్గాలలో ప్రజలతో సన్నిహిత సంబంధాలు నెలకొల్పుకొనగలరని రాష్ట్ర కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య నిన్న ప్రకటించారు.

ఈ కార్యక్రమాలలో శాసనసభ్యులు, మంత్రులు పాల్గొనగలరని ఆయన అన్నారు.

సిక్కింలో జనవాక్య సేకరణ: చోగ్యాల్ ప్రతిపాదన

కలకత్తా, సెప్టెంబరు 9 : సిక్కిం చోగ్యాల్ భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకుంటున్నారు. సిక్కింకు అనుబంధ ప్రతిపత్తి యిచ్చే రాజ్యాంగ సవరణ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదముద్ర లభించడానికి ముందే ఈ బిల్లుపై ప్రధానమంత్రితో చోగ్యాల్ చర్చించడం చారు.

చోగ్యాల్ ఈ విషయమై ప్రధానమంత్రికి టెలిగ్రామ్ పంపారు. ఈ బిల్లు వల్ల సిక్కింలో తీవ్ర పరిణామాలు రాగలవని అందుచేత వెంటనే మీతో సమావేశమై చర్చించదలచానని చోగ్యాల్ తన తంతిలో ప్రధానికి విజ్ఞప్తి చేశారు.

రాజ్యాంగ సవరణ బిల్లు వల్ల సిక్కిం ప్రజలకు కలిగే కష్టనష్టాలను గురించి పరిశీలించకుండా బిల్లును ఆమోదించవద్దని కోరుతూ రాష్ట్రపతికి ఆయన మరో టెలిగ్రామ్ పంపారు.

ఈ బిల్లువల్ల సిక్కిం ప్రజల స్వాతంత్ర్యం హరించబడుతుందని చోగ్యాల్ తెలిపారు. భారత్, సిక్కింల మధ్య ప్రస్తుతం వున్న సంబంధాలు బాగా దెబ్బతినగలని తీవ్రమైన మార్పులు తీసుకురావడానికి ముందు ఈ సమస్యపై సిక్కిం ప్రజల అభిప్రాయం తెలుసుకోడానికి జనవాక్య సేకరణ జరపాలని ఆయన అన్నారు.

ఆకలికి తట్టుకోలేక పిల్లల విక్రయం

భోపాల్, సెప్టెంబరు 9 : చరిత్ర ఘర్ ప్రాంతంలో దుర్భిక్ష పరిస్థితి దారుణంగా ఉన్నదని, కొంతమంది పేదప్రజలు తమ పిల్లలను కూడా అమ్ముకుంటున్నారని ఆ ప్రాంతంలో పర్యటించి వచ్చిన సోషలిస్టు శాసన సభ్యుడు శ్రీ పురుసోత్తమ్ కుశవాహ నిన్న ఇక్కడ వెల్లడించాడు.

రాయ్‌పూర్ జిల్లాలోని దేవబాగ్ ప్రాంతంలో ఒక నిరుపేద నిరాశతో ఆకలిబారి నుంచి రక్షించుకోడానికి తన ముగ్గురు పిల్లలను విక్రయించుకున్నదని ఆయన తెలిపారు.

గినీబిసావూతో భారత దౌత్య సంబంధాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9 : రాయబార కార్యాలయం స్థాయిలో దౌత్య సంబంధాలను నెలకొల్పుకోడానికి భారత్, గినీబిసావూలు అంగీకరించాయని భారత విదేశీ వ్యవహారాల శాఖ నిన్న ప్రకటించింది.

భారత్, పాక్ చర్చలలో ఒప్పందం : పి ఎన్. హక్సర్ ఆశాభావం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9 : భారత్ పాక్‌ల మధ్య తంతి, తపాల, ప్రయాణ, సాంకేతిక పునరుద్ధరణపై ఈ వారంలో ఇస్లామాబాద్‌లో జరిగే చర్చలలో ఒప్పందం కుదరగలదని శ్రీ పి. ఎన్. హక్సర్ ఆశాభావం వ్యక్తపరచారు.

1971 యుద్ధం తర్వాత భారత్, పాకిస్తాన్‌ల మధ్య సంభాషణల పునరుద్ధరణలో శ్రీ హక్సర్ ప్రముఖ పాత్ర వహించారు.

ఇస్లామాబాద్‌లో జరుగనున్న సమావేశం గురించి ఇక్కడి ఆకాశవాణి కేంద్రంలో ఏర్పాటు చేయబడిన గోష్ఠిలో హక్సర్ మాట్లాడుతూ పై విధంగా చెప్పారు.

సంప్రతింపుల ఫలితాలను గురించి ముందుగానే వూహించడం కష్టమని, చర్చలు సాంకేతిక స్వభావం కలిగినట్టివని, అయినా ఇవి రాజకీయ సమస్యలతో ముడిపడి వుంటాయని ఆయన అన్నారు.

తంతి, తపాల, ప్రయాణ సంబంధాల పునరుద్ధరణ విషయంలో పరస్పరం విశ్వాసం వుండటం అవసరమని వాటిపై ఒప్పందం కుదిరితే ఉభయ దేశాలకు ప్రయోజనకరమని ఆయన చెప్పారు. ఈ సమస్యలు ఒక్క సమావేశంలోనే పరిష్కారం కాగలవని తాను భావించడం లేదని కూడా ఆయన అన్నారు.

ఉభయ దేశాలు సదుపాయాలతో చర్చలకు కూర్చుంటే పరస్పర సహకారం పెంపొంది రాజకీయ, ఆర్థిక సమస్యలన్నింటిని ఒకటి తర్వాత ఒకటిగా పరిష్కరించుకునే అవకాశం ఏర్పడగలదని హక్సర్ పేర్కొన్నారు.

సిమ్లా, ఢిల్లీ ఒప్పందాలు కుదరడాన్ని బట్టి ద్వైపాక్షిక చర్చలే సముచితమని విదితమవుతోందని, మూడవ పక్షం జోక్యం అవసరంలేదని ఆయన అన్నారు.

భారత్‌కు పోటీగా పాకిస్తాన్ అభివృద్ధి వెంచాలని భుట్టో నాయకత్వం కోరుతున్నదని, ఈ పోటీ శత్రుత్వానికి బదులు సహకార దృక్పథంతో వుండాలని భారత్ అభిమతమని హక్సర్ అన్నారు.

భారత్ పెద్ద దేశమని, పాకిస్తాన్ చిన్న దేశమని ఈ వాస్తవాన్ని దృష్టిలో పెట్టుకుని దీర్ఘకాలిక ప్రాతిపదికపై మైత్రిని తగిన విధాలుగా చేసుకోవడం సముచిత మార్గమని ఆయన సూచించారు.

పాకిస్తాన్‌కు క్షేమం కలిగితే భారత్‌కే క్షేమమని, పాకిస్తాన్‌తో స్నేహం చేయాలన్న తమ విధానాన్ని పాక్ నాయకులు అర్థం చేసుకోవాలని ఆయన కోరారు.

ఉపఖండంలోని దేశాల మధ్య స్నేహ సంబంధాలు నెలకొనకపోతే వెనుకబడినతనం ఎన్నటికీపోదని అన్నారు.

ఈ గోష్ఠిలో హోనోలులోని భారత రాయబారి శ్రీ టిక్‌గుప్తా, ఢిల్లీ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ వి. పి. దత్‌లు కూడా పాల్గొన్నారు.

నిత్యనూతన నటుడు అక్కినేని : ఢిల్లీ సభలో బ్రహ్మానందరెడ్డి ప్రశంస

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9 : ప్రముఖ తెలుగు చలనచిత్ర నటుడు, పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావును ఢిల్లీ ఆంధ్ర సంఘం వారు నిన్న ఘనంగా సన్మానించారు. శ్రీ అక్కినేని వెండి తెర జీవితం 30 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఈ సన్మానం జరిగింది.

కేంద్ర కమ్యూనికేషన్లు శాఖా మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ "చలనచిత్రాలు వినోదాన్ని కలిగించడమే కాదు. దేశ చారిత్రక, సాంస్కృతిక వారసత్వాల గురించి యువతరానికి విజ్ఞానాన్ని (పబోధించాలి" అని చెప్పారు. సాంఘిక ప్రయోజనంతో కూడిన ఇతివృత్తాలతో చలనచిత్రాలు నిర్మించబడాలని కూడా ఆయన సూచించారు. గత 30 సంవత్సరాలుగా శ్రీ నాగేశ్వరరావు చలనచిత్ర రంగంలో నిర్వహించిన ఉజ్వలమైన పాత్రను శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రశంసించారు. తెలుగు తెరకు "నిత్య నూతన నటుడు" అయిన శ్రీ అక్కినేని మరి మెక్కు విజయాలు సాధించగలరని సమాజానికి సేవ చేయగలరని తాను ఆశిస్తున్నానన్నారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ కె. పుష్పయ్య నిన్న సాయంకాలం శ్రీ అక్కినేని గౌరవార్థం తన నివాసంలో విందు ఏర్పాటు చేశారు. రాజ్యసభ ఉపాధ్యక్షుడు శ్రీ గోడేమురహరి, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. రఘురామయ్య, పార్లమెంటు సభ్యులు ఈ విందుకు హాజరయినారు.

స్టాఆర్ట్ పురంలో పట్టాల సంపకాలు!

స్టాఆర్ట్ పురంలో మొత్తం నూట ఇరవై ఆయిదు కుటుంబాలున్నాయి. ఏ కొండలో మిసోయింటి మిగిలినవాళ్లంతా దొంగతనాలనే వృత్తిగా స్వీకరించినవాళ్లు. వాళ్లకి భార్యా పిల్లలున్నారు. 'దొంగతనాలు' చేసిన రోజుల్లో యింట్లో కూర్చుని కూడా తినేవారు. కంటినిండా నిద్ర పోలేరు. ఏ డొంకల్లోనో, ఏ చెట్టుతోనో, పుట్టల్లోనో గడిపేవాళ్లం. కాని యీ కథ ఎప్పుడో గాంధిజీ హరిజన వస్తి ప్రారంభించి వచ్చింది. 'అబద్ధం సారీసులు పిట్టుబట్టి న్యూసెన్సు చేయకుండా చూస్తాను. నీకు మీదాట పొట్టలా దెయ్యకుల్లి పోలీసు స్టేషన్లో పోజిరవ్వాలి' అని భయం చెప్పాకనే కడుపు కింత అన్నం, కంటి కింత నిద్ర పోతున్నాం మేం. కాని ఆ ఎస్. పి. గారిని మూర్ఛేశారు. మళ్లీ మామీద పోలీసుల దాడులు, దెబ్బలింపులు ప్రారంభం అయ్యాయి. గుడిసెల్లో నివసించేవి భయం. నిలకలిందా పుండు దానికి భయం. 'నంగనాచి నెట్టాసుకున్నా' అన్నా మా మీద అంటిపెట్టుకున్నారు. అన్నాడో సయన్సు మట్టిపడినాడు. 'మీరెందు కీ బస్తీలు— మినిస్టర్లు, పద్మిస్టులు, పెద్దలు వచ్చినప్పుడు చెప్పకోలేదా?' అనడిగాను. రాగాల జాన్ వో నవ్వు వచ్చి 'మీకు తెలియదేమోనమ్మగారూ, వారంతా మా గోడు విని సింపుకుంటారా వస్తారు. ప్రభుత్వంవారు పట్టుబాలనో ఎకరా పంచారా, దాని పట్టాల సంగతి కనీ...ఎస్తారు. 'ఈ పట్టాల ఆపత్తి పట్టే నుంచి ఆపాళ్లతోనూ మనాళ్లతోనూ 'నువ్వు చెప్పనీ, అంటే నువ్వు చెప్పనీ'అంటూ పట్టి పెత్తు కోరాటాలం లేచింది. జైల్లో వున్న వాళ్ల భార్యలకి, లేకపోతే తల్లులకి, కుటుంబ సభ్యులకి యిచ్చారట. తీరా సంపకాలయ్యాక 'యీ నెంబరు నీది' 'యీనెంబరు నీది' అని నిర్వయాలయ్యాక రెండో కంటికి తెలియకుండా పంబర్ల మార్పిడీలు జరిగాయి. యిదెలా బరిగించబడుతుందో నుబుతిది. 'అప్పీ సర్దుకుంటాయి. నువ్వు కాస్త వెనక్కి వుండి ఏం రిలా దెబ్బలాడుకుంటూంటే అవి చిరిగి తెలుకుండా పోతుం'దంటూ హెచ్చరించారు చేసుకుంటే అవణం. కాని వాళ్ల సమస్య వాకు కాస్త అర్థం అయింది. నీరు సరిగా ఎక్కేదీ, డొంకదారి కానివి కొంచెం నోరున్న వాళ్లు అందుకున్నట్టు అనిపించింది నాకు! నా కింకో ధర్మ సందేహం కూడా తలెత్తింది. 'ఈ భూమి ఎప్పటికి సొంతమా? ఎప్పటికి పంట చేతికి రాను?అప్పటిదాకా వీళ్లకు తింది! ఈ సంగతి భూమి పంచినవారు పూర్తిగా మరిచిపోయినట్టున్నారు! ప్రస్తుతానికి అదు కోకుండా భూమి పంచి ప్రయోజనం లేదు. అదీ బంజరు. కనీసం రెండేసి దేలు మడుపు పెడితేగాని యీ భూమి ఒక దారికొదాదు. పశువులు, సారలు, ఎరువులు, విత్తనాలు పంచినవి అమ్ముకుంటున్నారట్ట ఆరోపణ ఒకటి వీళ్లమీద వుంది. 'ఏం చెయ్యాలి? లచ్చూటి గంజి వీళ్లకి కుమ్మరిస్తే సరిపోతుందు. కదా అని స్టాఆర్ట్ పురం వాళ్లు అంటున్నారు. వీరికి సెక్యూరిటీ అవసరమే. దాని చిన్న పిల్లవాడికి చేతికి అన్నం లుచ్చి బడికి పంపినట్టు వీళ్లకి ఆలాంటి సౌకర్యం చూడాలి. ఇదొక అత్యవసర పరిస్థితిగా గుర్తించి సంఘ సేవకులు పూనుకుంటే తప్పేంది — యీ చేరగాళ్లు మారరు. మారినా మంచి మార్గాన్నే నిలుపకి సాగరేరు. ఇక వీళ్లకి బాదలేనదేమిటి? అంటే— అది—పాటి మనిషిగా మానే కష్టమేం. 'మీకు తెలియదు కాబట్టి అడుగుతున్నాను. ఏ కొండలో మిసోయింటి మిగిలినవాళ్లంతా దొంగతనాలనే వృత్తిగా స్వీకరించినవాళ్లు. వాళ్లకి భార్యా పిల్లలున్నారు. 'దొంగతనాలు' చేసిన రోజుల్లో యింట్లో కూర్చుని కూడా తినేవారు. కంటినిండా నిద్ర పోలేరు. ఏ డొంకల్లోనో, ఏ చెట్టుతోనో, పుట్టల్లోనో గడిపేవాళ్లం. కాని యీ కథ ఎస్. పి. గాంధిజీ హరిజన వస్తి ప్రారంభించి వచ్చింది. 'అబద్ధం సారీసులు పిట్టుబట్టి న్యూసెన్సు చేయకుండా చూస్తాను. నీకు మీదాట పొట్టలా దెయ్యకుల్లి పోలీసు స్టేషన్లో పోజిరవ్వాలి' అని భయం చెప్పాకనే కడుపు కింత అన్నం, కంటి కింత నిద్ర పోతున్నాం మేం. కాని ఆ ఎస్. పి. గారిని మూర్ఛేశారు. మళ్లీ మామీద పోలీసుల దాడులు, దెబ్బలింపులు ప్రారంభం అయ్యాయి. గుడిసెల్లో నివసించేవి భయం. నిలకలిందా పుండు దానికి భయం. 'నంగనాచి నెట్టాసుకున్నా' అన్నా మా మీద అంటిపెట్టుకున్నారు. తేలు.

రైతులకు సకాలంలో బుణాలు : సహకార బ్యాంకులకు మంత్రి సలహా

గుడివాడ, సెప్టెంబరు 9 : రైతులకు సమయానికి బేంకు బేంకుమని అట్టి రైతులు అధికవడ్డీలతో కృంగిపోకుండా వారికి సకాలంలో అప్పులు ఇవ్వవలసిన బాధ్యత సహకార బ్యాంకులపై కలదని సహకార శాఖా మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు నిన్న ఇక్కడకు ఎనిమిది మైళ్లదూరంలోగల పామర్రులో కృష్ణా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఎనిమిదవ బ్రాంచికి ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.

సభకు కృష్ణాజిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

గుడివాడ తాలూకాలో నాల్గవ బ్రాంచి అని, పామర్రు ప్రాంతంలో రైతాంగం, చిన్న వ్యాపార్లు అధికంగా డిపాజిట్లుచేసే బ్యాంకు లభివృద్ధికి కృషిచేయాలన్నారు శాసనసభ్యుడు శ్రీ కటారి సత్యనారాయణ ప్రసంగిస్తూ బలహీనవర్గాలకు, వెనుకబడిన వర్గాలకు అప్పులను చేరువయిచాలని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ రిజిస్ట్రార్ శ్రీ టి. ఇట్టా మ్రెడ్డి బంగారు నగలపై తాకట్టు విభాగాన్ని ప్రారంభిస్తూ కృష్ణా జిల్లాలో సహకార రంగంలో పెద్ద ఎత్తున జరుగుతున్న కృషిని కొనియాడారు. కృష్ణా జిల్లా కలెక్టరు శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ సన్నకారు రైతులకు పాడి పశువుల కొనుగోలుకు అప్పులు ఇచ్చే విభాగాన్ని ప్రారంభించారు.

మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు మాట్లాడుతూ సహకార సంస్థల నిర్వహణలో వెనుకబడిన వర్గాలకు నిమ్నజాతుల వారికి కొంతశాతం ప్రాతినిధ్యం హామీ కలదని చట్టాన్ని సవరించుటకై ప్రభుత్వం యత్నంచేస్తుందన్నారు. శ్రీయుతులు కమిటి అప్పారావు, వి. బాబురావు, వి. రంగారావు డి. పోలిరెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

తొలుత, బ్యాంకు ఆఫీస్ ఇన్‌ఛార్జి శ్రీ డి. జె. సుభకరరావు స్వాగతం పలుకుతూ బ్యాంకు బ్రాంచిల వివిధ ప్రాంతాలలో డిపాజిట్లు 90 లక్షల దాకా చేరిగాయన్నారు. ఈ కొత్త బ్రాంచి ప్రారంభోత్సవ సందర్భంగా ఆరు లక్షల రూపాయల డిపాజిట్లు సేకరించారు. గుడివాడ బ్రాంచి మేనేజర్ కొడాలి వెంకటేశ్వరరావు మరియు సూపర్ వైజర్ సహకారంతో మరో లక్ష రూపాయల డిపాజిట్లు సేకరించారు. శ్రీ టి. వి. మాణిక్యాలరావు వందన సమర్పణ చేశారు. (స్వ.ని.)

—:o:—

శ్రీ కె. రోశయ్యకు ఘనసన్మానం

విజయవాడ, సెప్టెంబరు 9 : శాసన మండలి సభ్యులు వణిక్ ప్రముఖులు శ్రీ కె. రోశయ్యకు నిన్న సాయంత్రం ఇక్కడ ఆర్య వైశ్య కళ్యాణమండపంలో రాష్ట్ర వైశ్య సమస్తవారి ఆధ్వర్యాన ఘనసన్మానం జరిగింది. వివిధ సంస్థల తరపున శ్రీ రోశయ్యకు పూలహారాలు సమర్పించారు.

సన్మాన సభకు అధ్యక్షత వహించిన శ్రీ పద్మిపలుసు వెంకటసుబ్బారావు మాట్లాడుతూ, శ్రీ రోశయ్య వర్తకుల సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేస్తున్న వ్యక్తి అని అన్నారు. మర్యాదకైన శ్రీ రోశయ్యకు మంత్రి పదవి లభించగలదన్న ఆశాభావాన్ని ఆకాంక్షను వ్యక్తం చేశారు. శ్రీ రోశయ్య గుణగణాలను ప్రశంసిస్తూ శ్రీయుతులు నందిపాటి వెంకటనారాయణ, కె. కాశీరామారావు, చుండూరు కాంతారావు, ఎం.వి.ఎస్. బ్రహ్మానందం, ప్రభృతులు ప్రసంగించారు.

అయ్యన సంఘం తరపున శ్రీ రోశయ్యను శ్రీ మారం శివరామకోటి పుష్పమాలాలంకృతులను చేశారు. ఆర్యోన సంఘాధ్యక్షులు శ్రీ బయన వీరరాఘవరావు శ్రీ రోశయ్యకు నూతన వస్త్రాలు బహూకరించారు. శ్రీ చిట్టూరి చినపిచ్చయ్య బంగారపుటుంగరం బహూకరించారు.

వైశ్య యువజన సంఘం తరపున శ్రీ కూరపాటి కృష్ణమూర్తి శ్రీ రోశయ్యను పుష్పమాలాలంకృతులను చేయగా, శ్రీ ఎన్. మాణిక్యాలరావు సన్మానపత్రం సమర్పించారు.

శ్రీ రోశయ్య తనకు జరిగిన ఘన సన్మానానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఏ పదవిలో ఉన్నా, అధికారంలో ఉన్నా తాను ప్రజలకు సన్నిహితంగానే ఉండగలనన్నారు.

"ఆర్య వైశ్య స్వాతంత్ర్య" సమరయోధులకు, కవులకు, క

ఆలస్యంగా రైళ్ళనడక ; రైల్వే శాఖ అసమర్థత : లోక్‌సభలో సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9 : రైళ్ళు ఆలస్యంగా నడుస్తున్నాయనీ, రైల్వేశాఖలో అనేక లోపాలు నెలకొని వున్నాయనీ, రైల్వే ఆర్థిక పరిస్థితిని అభివృద్ధి చేయటంలో రైల్వేశాఖ నిర్లక్ష్యం చూపిస్తోందనీ లోక్‌సభలో సభ్యులు నిశితంగా విమర్శించారు.

రైల్వే అనుబంధ సిబ్బందికి బోనస్ పెంచాలనీ, ప్రత్యేక సభ్యులు రైల్వే శాఖను తీవ్రంగా విమర్శించారు.

కాంగ్రెసు పార్టీలో సీనియర్ సభ్యుడు శ్రీ డి. ఎన్. తివారీ (కాంగ్రెస్), రైల్వే భద్రతలు యిదివరకు నెట్టుడు ఒక్కసారైనా యిటువంటి సంఘటనలు నెలకొనకపోవటం, రైళ్ళలో నాణ్యతలు అడుగంటిపోతూ ప్రయాణీకుల అగౌరవమవుతోందనీ అన్నారు. రైల్వేపోర్టులకూడా ఆయన విమర్శించారు.

మరో కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎస్. డి. క్షత్రియ (కాంగ్రెస్), రైల్వేశాఖ లోపాలు లేని ప్రాంతాలు సరిగా పర్యవేక్షణలేక సరియైన పద్ధతిలో పనులు చేయాలని కోరారు.

సూచనమంత్రి శ్రీ భగవతీ జాజాద్ (కాంగ్రెస్), రైళ్ళు ఆలస్యంగా నడుస్తున్నాయని ఒప్పుకున్నారు. రైల్వేశాఖ పరిస్థితిని మెరుగు పర్చాలని ఆయన కోరారు.

కమ్యూనిస్టు సభ్యులు (సిపిఎం) పార్వతీ కృష్ణన్ (కాంగ్రెస్), రైల్వేలన్నీ జాతీయం చేయవలసి వస్తుందని ఆయన ఉద్యోగులందరినీ తిరిగి ఉద్యోగాలలో తీసుకోవాలనీ విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసు పార్టీకి చెందిన శ్రీ డి. ఎన్. తివారీ (కాంగ్రెస్), రైల్వే భద్రతలు యిదివరకు నెట్టుడు ఒక్కసారైనా యిటువంటి సంఘటనలు నెలకొనకపోవటం, రైళ్ళలో నాణ్యతలు అడుగంటిపోతూ ప్రయాణీకుల అగౌరవమవుతోందనీ అన్నారు. రైల్వేపోర్టులకూడా ఆయన విమర్శించారు.

మరో కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎస్. డి. క్షత్రియ (కాంగ్రెస్), రైల్వేశాఖ లోపాలు లేని ప్రాంతాలు సరిగా పర్యవేక్షణలేక సరియైన పద్ధతిలో పనులు చేయాలని కోరారు.

సూచనమంత్రి శ్రీ భగవతీ జాజాద్ (కాంగ్రెస్), రైళ్ళు ఆలస్యంగా నడుస్తున్నాయని ఒప్పుకున్నారు. రైల్వేశాఖ పరిస్థితిని మెరుగు పర్చాలని ఆయన కోరారు.

కమ్యూనిస్టు సభ్యులు (సిపిఎం) పార్వతీ కృష్ణన్ (కాంగ్రెస్), రైల్వేలన్నీ జాతీయం చేయవలసి వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. రైల్వేశాఖలో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ తిరిగి ఉద్యోగాలలో తీసుకోవాలనీ విజ్ఞప్తి చేశారు.

నేపాల్‌లో భారత వ్యతిరేక ప్రదర్శనలు తగ్గుముఖం

ఖట్మాండు, సెప్టెంబరు 9 : ఖట్మాండు లోయలు, ఇతర భారత వ్యతిరేక ప్రదర్శనలు తగ్గినట్లు కనిపిస్తున్నది.

గత కొద్ది రోజులుగా బోమ్మలతో సహా భారత వ్యతిరేక వార్తలు ప్రచురించిన నేపాలీ పత్రికలు, విన్న ఎలాంటి ప్రదర్శనలు గురించిన వార్తలు ప్రచురించ లేదు. నేపాల్ రేడియోలో కూడా ఇలాంటి వార్తల ఏమీ ప్రసారం కాలేదు.

భారత సరిహద్దులకు సమీపంలోని బిరగంజ్‌లో నిర్వర్తించిన ప్రదర్శనలను గురించి వార్తలను నేపాలీ పత్రికలు మొన్న క్లుప్తంగా ప్రచురించాయి. ప్రదర్శనలను చెదరగొట్టడానికి పోలీసులు ఒక చోట బాష్పవాయువు ప్రయోగించినా కూడా, ఈ వార్తలు చివరి నేపాలీ ప్రముఖంగా, అయితే రైళ్ళు చేశారు.

నిక్కిం స్వతంత్రంలో నేపాల్‌కు ఎలాంటి సంబంధం లేదని, భారత్ నేపాల్‌కు తీవ్ర విరసత తెలిపిన తర్వాత ఈ ప్రదర్శనలను గురించిన ప్రచారం తగ్గినట్లు ఇక్కడ భావించబడుతోంది.

గ్రామాలలో గృహ నిర్మాణ సమస్య పరిశీలన: కేంద్రంచే సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9: గ్రామాలలో గృహ నిర్మాణ సమస్యను పరిశీలించడానికి ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలని పట్టణ, గృహ నిర్మాణం, సమ్మిళితాభివృద్ధి శాఖ నిర్ణయించింది. ఈ శాఖ సంయుక్త కార్యదర్శి ఈ బృందానికి నాయకత్వం వహిస్తారు. రాష్ట్ర ప్రభుత్వ, కేంద్ర సంస్థల ప్రతినిధులు, నిధి రింగాలకు చెందిన నాయకులు సభ్యులుగా ఉంటారు.

ఆంధ్రప్రదేశ్, అస్సాం, గుజరాత్, కేరళ, పంజాబ్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్‌ల ప్రతినిధులు, బాధితుల భవనాల వ్యయోరాల సంస్థ, గృహనిర్మాణ, సమ్మిళితాభివృద్ధి సంస్థ, జీవిత బీమా సంస్థ ప్రతినిధులు యీ బృందంలో ఉంటారు. ఆర్థికాభివృద్ధి, పరిశీలక సంస్థకు చెందిన డాక్టర్ లమిడ్‌బోర్ ప్రభృతులు కూడా ఈ బృందంలో సభ్యులుగా వుంటారు.

ఒటీవల సుధాసులో పెమినా—ఫిగరేటీ నిర్వహించిన అందాల పోటీలో 'miss మద్రాస్' గా ఎన్నికైన కుమారి డెబ్బీ పింటో (ప్రసిద్ధ నర్తకి శ్రీమతి వైజయంతిమాల విజయోత్సవం అలంకరించిన దృశ్యం.

నేడే అఖిలభారత జనసంఘ్ కార్యవర్గ సమావేశం

హైదరాబాదు, సెప్టెంబరు 9 : ఇక్కడికి సుమారు 20 కిలోమీటర్ల దూరంలో వున్న ఉస్మాన్‌సాగర్ అతిథిభవనంలో, రేపు అఖిల భారత జనసంఘం కార్యవర్గం సమావేశం అవుతున్నది.

సెప్టెంబరు 11 నుంచి 15 దాకా, అదే చోట, అగ్రశ్రేణి పార్టీ కార్యకర్తల సమావేశం జరుపబడుతుంది.

ప్రస్తుతం దేశంలోని రాజకీయ పరిస్థితి, బీహార్ ఉద్యమం, ఇటీవలి అర్డినెన్స్‌లని ప్రధానంగా పురస్కరించుకొని ఆర్థిక పరిస్థితి, కాశ్మీర్ గురించి ప్రస్తుతం జరిగే సంభాషణలు పార్టీ కార్యవర్గం చర్చకు రాగలవని భారతీయ జనసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జగదీశ్ ప్రసాద్ మాథుర్ విలేకరుల సమావేశంలో తెలిపారు.

బీహార్ ఉద్యమ అభిప్రాయాలను పరస్పరం ఎరుక పరచుకొనుటకు ఇక్కడికి రావలసిందిగా శ్రీ జయప్రకాశ్‌కు మరల అభ్యర్థన చేశామని ఆయన అన్నారు.

కాశ్మీర్ విషయంలో 1953 నుంచి పరిస్థితి మంచి వెనుకకు వెళ్లడం అనేది జరుగరాదనీ, అట్లా జరిగేట్లయితే కాశ్మీర్‌లో జరుపదగు ఉద్యమం గురించి కార్యవర్గం ఒక కార్యక్రమం తయారు చేస్తున్నదనీ, అట్టి ఉద్యమానికి సిద్ధంగా ఉండవలసిందని తమపార్టీ కాశ్మీర్ విభాగానికి ఆదేశించడం కూడా జరిగిందనీ ఆయన అన్నారు.

ఇక్కడ సెప్టెంబరు 12న బహిరంగసభ జరుగుతుందనీ, ఆ సందర్భంలో పార్టీ ఉపాధ్యక్షురాలయిన గ్వాలియర్ రాజమాతకి, పార్టీ యొక్క యీ నగర విభాగం వారు రు 1 లక్ష నగదు ఉంచిన పర్సును బహూకరించనున్నారు.

లఘు. మధ్యతరహా పరిశ్రమలకు 2.5 కోట్ల డాలర్ల సహాయం: ప్రపంచబ్యాంకు మంజూరు

మద్రాసు, సెప్టెంబరు 9: లఘు,మధ్యతరహా పరిశ్రమలకు భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు ద్వారా విదేశీమారక ద్రవ్యాన్ని ఇవ్వడానికి రాష్ట్ర ఆర్థిక సహాయ సంస్థలకు 2.5 కోట్ల డాలర్లు ఏనేళ సరఫరాని ప్రపంచ బ్యాంకు మంజూరు చేసిందని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడిక్కడ చెప్పడించారు.

తమిళనాడు పారిశ్రామిక పెట్టుబడి సంస్థ రజతోత్సవాల ముగింపు సమావేశంలో శ్రీ చవాన్ ఏడ్కోలు ప్రసంగంచేస్తూ, లఘు, మధ్యతరహా పరిశ్రమలలో స్థోమతు తక్కువగా ఉన్నవాటికి ఋణాలను ఇవ్వడానికి, ఈక్విటీ వాటాలు కొనడానికి రిజర్వు బ్యాంకు,రాష్ట్ర ప్రభుత్వాలు సహాయంతో ఒక ప్రత్యేకతరహా వాటా ధనాన్ని కూడా రాష్ట్ర ఆర్థిక సహాయ సంస్థలు ఏర్పాటు చేస్తాయని చెప్పారు.

ప్రపంచ బ్యాంకు ద్వారా వచ్చే అంతర్జాతీయ అభివృద్ధి ఋణాన్ని వీలయినంత హెచ్చుగా రాష్ట్రఆర్థిక సహాయ సంస్థలు వినియోగించుకోగలవన్న ఆశాభావాన్ని శ్రీ చవాన్ వ్యక్తం చేశారు.

పారిశ్రామిక ఆర్థిక సహాయ రంగంలో మరింత పటిష్టమైన పాత్రను వహించడానికి వీలుగా భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకును పునర్వ్యవస్థీకరించే బిల్లు ఇప్పుడు పార్లమెంటు ముందు ఉన్నదని శ్రీ చవాన్ అన్నారు.

రాష్ట్ర ఆర్థిక సహాయ సంస్థలు కేవలం పరిశ్రమలకు ఋణాలు నిచ్చే సంస్థలుగా ఉండరాదనీ, దేశంలో పారిశ్రామిక అభివృద్ధి సాధనలో నిర్మాణాత్మక పాత్ర వహించాలని శ్రీ చవాన్ కోరారు.

సభకు తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి అధ్యక్షత వహిస్తూ, పారిశ్రామికలైసెన్సింగు విధానంలో మార్పు రావాలని కోరారు. పరిశ్రమల స్థాపనలో భారత ప్రభుత్వం నుంచి ప్రాథమిక అనుమతి పత్రాన్ని పొందడానికి గల రు. 1 కోటి పెట్టుబడిని రు. 3 కోట్లకు పెంచాలని ఆయన సూచించారు. డబ్బు విలువ పడిపోయినందున పరిశ్రమలకు రాష్ట్ర ఆర్థిక సహాయ సంస్థలు ఇచ్చే ఋణాల పరిమితిని గురించి పునరాలోచన చేయవలసిన అవసరం ఉన్నదన్నారు.

కోయంబత్తూరు సెప్టెంబరు 9 : కోయంబత్తూరులోని ఆరు దుకాణాలపై పోలీసులు దాడిచేసి నిల్వవున్న 58,384 సబ్బులను (కిమ్మతు రు 75 వేలు) పట్టుకుని, ఆరుగురిని అరెస్టు చేశారు.

మానా సంఘటనపై ప్రకటన: లోక్‌సభలో విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9 : మధ్యప్రదేశ్‌లోని మనాబిరంలో శరణార్థంపై నిన్న పోలీసులు జరిపిన కాల్పులను గురించి ప్రభుత్వం ఒక ప్రకటన చేయాలని మితవాదకమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎస్. ఎం. బెనర్జీ నేడు లోక్‌సభలో కోరారు.

శ్రీ ఎ. బి.వాజపాయ్ (జనసంఘం)మాట్లాడుతూ, అది బాధాకరమయిన సంఘటన అనీ ప్రభుత్వం ఈ అంశంపై కనీసం ఒక ప్రకటన అన్నా చేయాలనీ అన్నారు.

పశ్చిమ బెంగాల్‌లోని పురులియా జిల్లాలో ఆకలిచావులు సంభవించినట్లు, వచ్చినవార్తలను సభదృష్టికి తీసుకు రావడానికి శ్రీ కె. సి. హల్దార్ (మార్క్సిస్టు) ప్రయత్నించారు.

ఇండియా ఆర్డినెన్స్ ఎక్స్‌టెన్షన్ ఫ్యాక్టరీస్

ఆర్డినెన్సు మరియు ఎక్స్‌టెన్షన్ ఫ్యాక్టరీలో క్రింద అప్రెంటిస్‌షిప్ పొందుటకు అభ్యర్థులైన భారతీయ పౌరులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

వయస్సు : తేది 10—3—1975 నాటికి 14 మరియు 19 సం॥ మధ్య ఉండవలెను. విద్యార్హత కలవారు. విద్యార్హత రాగలవారి విషయంలో 5 సం. లున్నవి. ఐ. టి. ఐ. ఎన్. టి. సి. అభ్యర్థులకు వారు పొందిన కోర్సుయొక్క కాలపరిమితి పరికనుసు వలెనుగా పరిగణింపబడును.

విద్యార్హతలు : (క) సీనియర్ మెట్రిక్ లేదా దానికి సమ-మైన పరీక్ష ఉత్తీర్ణత. (ఖ) పరిశ్రమలో పైన్సు ఒక సబ్జెక్టుగా సిలబస్ యున్న మెట్రిక్.

శిక్షణ కాలము : మూడు సంవత్సరాల అప్రెంటిస్ అక్కడికక్కడ కొన్ని వృత్తుల యందు శిక్షణ యివ్వబడగలదు.

స్టయిపండ్ : కలకత్తా, బొంబాయి, మద్రాసు నగరములందుగల సంస్థలయందు 1 నుండి 6 నెలల శిక్షణ కాలమందు 1 నెలకు రు. 70. తరువాత 6 నెలల శిక్షణ కాలమందు నెలకు రు. 80. 2వ సంవత్సరం శిక్షణ కాలమందు నెలకు రు. 90. 3 సం॥ శిక్షణ కాలమందు నెలకు రు. 100. 4వ సం॥ శిక్షణ కాలమందు యాజమాన్యవారు అప్రెంటిస్‌షిప్‌ను పూర్తిచేసిన విద్యార్థులైన పనివానిని నియమించుకొనుటకు సమర్థులగునట్లు రోజు రు. 110 లో పని ఎక్కువగానున్న దానిని యివ్వబడును. ఎలా అయితే స్టయిపండ్ ప్రతిదానికి రు 10—తక్కువగా వుంటుంది. ఏవిధమైన అలవెన్సులు యివ్వబడవు. మాజీ ఐ.టి.ఐ.,ఐ.టి.సి. అభ్యర్థుల విషయంలో వారి శిక్షణ పొందిన కాల పరిమితినిబట్టి వారియొక్క స్టయిపండు రేటు విషయమై ఆలోచింపబడును.

కారబైడ్ ఫ్యాక్టరీ, అరువంకాడ (నీలగిరి మరియు ఆర్డినెన్సు ఫ్యాక్టరీ, (ఎచ్చి). ఫిట్టర్, టర్నర్, షీటరీ స్మిత్, ఫ్లక్సరీ, వెల్డర్ (గ్యాస్ ఎలక్ట్రిక్) వైర్‌మెన్, బాయిలర్, తాపేదారు, బిల్లింగ్ అసిస్టెంట్ యిన్‌స్ట్రుమెంటు మెకానిక్, బాయిలర్ అటెండెంట్, షిఫ్ట్‌బోర్డు అటెండెంట్, ఎలక్ట్రీషియన్, కమ్మరి, పీట్ మెటల్ వర్కర్, మెషీనిస్టు మిల్లర్, మెషీనిస్టు (గ్రైండర్ మిల్‌రైట్.

15% సీట్లు పెద్దల కులముల వారికిని, 7½% సీట్లు పెద్దల తెగల వారికిని రిజర్వు చేయబడినవి. ఆ వర్గములందు లేని అభ్యర్థుల అర్హతనుబట్టి ఈ ఖాళీలు రిజర్వు చేయబడుటకు భావించబడును. అభ్యర్థుల ఎన్నిక ఈ క్రింది పద్ధతిపై చేయబడును. (అ) తేది 8—12—1974 నాడు జరుపబడు వ్రాత పరీక్ష మరియు (బి) యింటర్వ్యూ.

యింటర్వ్యూకు సంబంధించిన నిర్ణీత దరఖాస్తు ఫారములు మరియు ప్రాస్పెక్టస్ పొందదలచిన అభ్యర్థులు, వ్రాతమూలకమైన (25 సెం.మీ. × 12 సెం.మీ. సుమారు పరిమాణముగల కవరును, మరియు విద్యార్హతలు, పుట్టిన తేదీ, మరియు తమకు ఏయే పరిమితియందు ఏదైనా సడలింపులు రావలసియున్న యెడల తెలియజేయుచు పైన తెలుపబడిన ఫ్యాక్టరీయొక్క జనరల్ మేనేజరుగారికిగాని, డైరెక్టర్ జనరల్, ఆర్డినెన్సు ఫ్యాక్టరీ((షెడింగ్ శిక్షన్), 44 పార్కు స్ట్రీట్, కలకత్తా—16 నుండి పొందవచ్చును. పోస్టుద్వారా తేదీ 28—9—1974 నాడు లేక అటుపైన అప్లికేషన్ ఫారము మరియు ప్రాస్పెక్టస్‌కొరకు పోస్టుద్వారా అందుకొనబడు అభ్యర్థనలు ఆమోదింపబడవు. యిట్టి సందర్భములలో వానికి ఏవిధమైన జవాబు యివ్వబడదు. నిర్ణీత ఫారములో అవసరమైన సర్టిఫికేట్లు వగైరాలతో దరఖాస్తు అందుకొనబడు ఆఖరు తేదీ 30—9—1974. పాస్‌పోర్టు సైజు (5 సెం.మీ. × 6 సెం. మీ. ఫోటోగ్రాఫులు రెండును మరియు రెండు రూపాయల విలువగల (పెద్దల కులములు మరియు పెద్దల తెగలవారైన 50 పైసల మాత్రము) కాస్టు ఇండియన్ పోస్టలు ఆర్డరును దరఖాస్తులతో పంపవలెను. తేదీ 10.3.75 నుండి శిక్షణ ప్రారంభమగును. davp 685(363)/74

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

హైదరాబాద్-500040 పర్చేస్ డివిజన్

టెండరు నోటీసు నెం. EC/PUR/UE/H/19/74 D/24-8-1974

వాహనములు — విడిభాగములు అమ్మకము

ఈ క్రింద తెలియపర్చిన వాహనములను, విడి భాగములను "యథాధారస్థితి"లో విక్రయించుటకు సీలు చేసిన టెండర్లు కోరబడుచున్నవి.

1. డాడ్జి బస్సులు— 3 టెండర్లు
2. అంబులెన్సు (జీప్ ఎస్సి— 150)— 1 నెం.
3. వాహనముల విడి భాగములు— లాటు.

ఆసక్తి గల కొనుగోలుదార్లు టెండరు ఫారములను, వివరములను రు. 5.00 నగదుగా లేక అకౌంటంట్ ఆఫీసర్ ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, హైదరాబాద్ వారి పేర్న డ్రా చేసిన పోస్టల్ ఆర్డరు ద్వారా చెల్లించి 25.9.1974 తేదీలోపు పొందవచ్చును. ఆఫర్లను తెలియపరుస్తూ సీలు వేసిన టెండర్లు, కవరు పై భాగంలో మా టెండరు నోటీసు నెంబరు, తేది స్పష్టంగా వ్రాసి ఈ ఆఫీసుకు 10—10—1974 తేదీ మ. 2 గంటల లోగా అందునట్లు పంపవలెను.

హెడ్, పర్చేస్ & స్టోర్స్ డివిజన్.

కడప కో ఆపరేటివ్ షుగర్సు లిమిటెడ్. కడప (ఆం ప్ర.)

టెండర్ నోటీసు

కడపజిల్లా, కడప పట్టణమునకు 10 మైళ్ల దూరములోనున్న దపులాపురము గ్రామమునందు యీ క్రింద పేర్కొనిన పనిని చేసట్టుటకుగాను నిర్ణీత ఫారములందు సీలు చేయబడిన టెండర్లు కోరబడినవి. టెండరు కవరుపై టెండరు నెంబరు, పనిపేరు తప్పనిసరిగా వ్రాయబడవలెను.

టెండర్లు కడప కో ఆపరేటివ్ షుగర్స్ లిమిటెడ్, మానేజింగ్ డైరెక్టరుగారికి 16—9—74వ తేది సాయంకాలము 3 గం. వరకు అందుకొనబడును. అదేరోజున సాయంత్రము 4—30 గం. హాజరైన టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును. టెండరు షెడ్యూలుకోరు: కంట్రాక్టర్లు వారి అనుభవ సర్టిఫికేట్లు, టెండరు రుసుములతో సహా 12—9—1974వ తేదీలోగా వారి దరఖాస్తులు పంపవలెను. టెండరు షెడ్యూలు 13—9—1974 తేదీ వరకు సప్లై చేయబడును. టెండరు షెడ్యూల యిచ్చుటకు నిరాకరించు అధికారము మేనేజింగ్ డైరెక్టరుకు కలదు.

టెండరు నెంబరు	పని పేరు	ఎస్టిమేటు విలువ	ఎర్నెస్టు రుసుము	పనిపూర్తి చేయుటకు గడువు	అగ్రిమెంటు విధము	టెండరు షెడ్యూలు విలువ
సి.సి.ఎస్. 7	ప్రధాన ఫ్యాక్టరీ సివిల్‌వర్క్సు	లక్షలు రు. 5	రు. 5000	నెలలు 5	ఎల్.యస్.	రు. 100

నిర్ణీత ఎర్నెస్టు రుసుము, మేనేజింగ్ డైరెక్టరువారి పేరున ఏదేని షెడ్యూలుబ్యాంకు యొక్క సీమాండు డ్రాఫ్టు రూపములో యివ్వవలెను. ఏ టెండరునైనా లేక అన్నిటెండర్లను కారణము చూపకనే తిరస్కరించు అధికారము మేనేజింగ్ డైరెక్టరు వారికి కలదు.

మేనేజింగ్ డైరెక్టరు
ది కడప కో ఆపరేటివ్ షుగర్స్ లిమిటెడ్,
కడప ఆం. ప్ర.

భారత ప్రభుత్వము

డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్

6వ ఫ్లోర్, శాస్త్రిభవన్, 35, పాడోనోరోడ్, మద్రాసు- 600006.

టెండరు నోటీసు

No. CED/CNE/51 of 74- 75 Dt. 27—8—1974

శ్రీహరికోట రేంజి (శ్రీహరికోట వయా సూళ్ళూరుపేట, నెల్లూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్)లో ఈ క్రింది పనులు చేయుటకు, సదరు పనులకు సమానమైన మరియు పరిమాణము గల పనుల జేసియున్న అనుభవము గలిగిన కంట్రాక్టర్ల నుండి ఇండియా ప్రెసిడెంట్ తరపున సీలువేసిన టెండర్లు దాఖలు చేయకోరబడుచున్నవి.

వరుస నెం.	పని వివరము	సుమారు విలువ	ఎర్నెస్టు సొమ్ము డిపాజిట్	టెండరు డాకుమెంటు విలువ
1.	క్రీపాకము నందు 111వ పేజి క్రింద తాత్కాలిక హౌసింగ్ పని వెలిసైపు నీటి సరఫరా యేర్పాట్లు చేయుట.	రు. 61,000	రు. 1,525	రు. 5+ ఎస్.టి.

గమనిక :— టెండర్లు పై పనులలో ఏ ఒక భాగమునకుగాని, లేక అన్ని భాగములకుగాని తమ సంబంధిత పరిమాణ కొటేషన్లు పంపుటకు స్వతంత్రము కలిగియున్నారు. ఈ డిపార్టుమెంటువారు ఒక్కొక్క భాగమును వేరు వేరు టెండర్లుగా లేక అన్ని భాగములు ఒకే టెండరుగనుక మంజూరుచేయు అధికారమును రిజర్వు చేసికొనియున్నారు.

వివరములు మరియు టెండర్ డాకుమెంట్లు పొందగోరువారు వానిని దిగువ సంతకము దారు ఆఫీసువారియు మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సివిల్ ఇంజనీరింగ్ డివిజన్ డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్, శ్రీహరికోట, నెల్లూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి కార్యాలయమునందు తేది 10 9 74 నుండి 30-9-1974 వరకు యే పని దినములలోనైన ఉదయం 10 గంటల నుండి సా. 4 గంటల మధ్య సదరు ఫారము ఖరీదు క్రింద పైన తెలుపబడిన మొత్తము చెల్లించి పొందవచ్చును. టెండర్ పెట్టదలచినవారు పై తరహా మరియు పరిమాణములగల పనుల చేయుటకు తమవద్ద గల సాంకేతిక మరియు ఆర్థికపరమైన స్థోమతను ఋజువుపరచు దాఖలాలు టెండరు పత్రములకై పంపు దరఖాస్తులో జతపరచి పంపవలెను.

టెండర్లను కన్‌స్ట్రక్షన్ ఇంజనీరు, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్, 6వ ఫ్లోర్, శాస్త్రిభవన్, 35 పాడోనోరోడ్, మద్రాస్ 600006 వారిచేత తే. 1 10 74 తేది మ. 2—30 గంటలవరకు అందుకొనబడును. అటుపైన వారిచేత, అదే దినము సా. 3 గంటలకు వారి ఆఫీసులో ఆ సమయమునందు హాజరైన టెండరర్లు లేక వారి ప్రతినిధులు యెదుట తెరువబడును.

టెండరు డాకుమెంట్లలో తెలుపబడిన ప్రకారము ఎర్నెస్టు డిపాజిట్ సొమ్ము టెండరుతో కూడా దాఖలు చేయవలెను. ఎర్నెస్టు డిపాజిట్ సొమ్ముతో కూడా వచ్చిన టెండర్లు నిరాకరించబడును.

కన్‌స్ట్రక్షన్ ఇంజనీరు

సత్తెనపల్లిలో కిరాణావర్తకుల హర్తాళ్

సత్తెనపల్లి, సెప్టెంబరు 9 : ఆహారకల్తీ నిరోధ చట్టంలోని లోపభూయిష్టములను గవర్నమెంటువారు యింతవర్కు సవరించక, కల్తీ చేయు ఉత్పత్తిదారులను వదలి, కల్తీ చేయుటకు వీలులేని చిన్న, చిన్న వ్యాపారస్తుల వద్ద వస్తువులను శాంపిల్ తీసి, దోషులుగా నిర్ణయించుట అన్యాయమని ప్రభుత్వం వార్కి తెలియపరచుటకు కిరాణా వర్తకులు హర్తాల్ చేశారు. చట్టసవరణ చేయవలసిదిగా కోరుచూ ఒక మెమొరాండంను తాలూకా తహసిల్‌దారు శ్రీ నాగేంద్రముకుసమర్పించారు. సానుభూతిగ ఫ్యాన్సీ మరియు ఆయిల్ షాపులు కూడ మూసివేసిరి.

రాయలసీమలో పరిశ్రమలు

(1 వ పేజీ తరువాయి)

మంత్రి శ్రీ జలగం-వెంగళరావు ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్‌లోని వెనుకబడిన ప్రాంతాలలో కేంద్ర రంగంలో పరిశ్రమలు నెలకొనాలని విజ్ఞప్తి చేశారు. జవుళి మిల్లులను విస్తృతంగా చేయాలని రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి సిఫార్సు చేయగలదని ఆయన అన్నారు.

సింగరేణి బొగ్గు గనులకు కేంద్రం గనుక 60 కోట్ల రూపాయలు సహాయం చేస్తే అక్కడ బొగ్గు ఉత్పత్తి 1 కోటి 20 లక్షల టన్నులు పెరుగుతుందనీ మరో 40 వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయి అని శ్రీ వెంగళరావు అన్నారు. అలాగే నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు కేంద్రం మరో 100 కోట్ల సహాయం చేస్తే మరో 16 లక్షల ఎకరాలు సాగు అవుతాయనీ మరో 10 లక్షల టన్నుల ధాన్యం పండుతాయనీ ముఖ్యమంత్రి అన్నారు.

రాయలసీమ అభివృద్ధి మండలి అధ్యక్షుడు శ్రీ సరసప్ప స్వాగతోపన్యాసమిస్తూ రాయలసీమలో పారిశ్రామిక ప్రగతి ప్రచార కార్యక్రమంలో 16.98 కోట్ల ఖర్చులో 94 పారిశ్రామిక సభలాలు అయిలు చేసట్టటానికి అవకాశాలు కనిపించాయని అన్నారు. రాష్ట్ర పరిశ్రమల డైరెక్టరు శ్రీ కృష్ణన్, శ్రీ మదాని సోమప్ప, శ్రీ వెంకేకంటి వెంకట సుబ్బయ్య (ఎం.పి.) ప్రసంగించారు.

a handy way to help the handicapped!

పెట్టుబడి 1 రూపాయి

రాబడి అనేక లక్షలు

వికలాంగులకు సాయపడుట కొక వినూత్న విధానం

శారీరకముగా అంగవైకల్యము గలవారికి పునరావాసము కలిగించుటకు ముఖ్యమంత్రి సహాయ నిధికి తోడ్పడండి.

తమిళనాడు రాఫిల్ మహత్తర డ్రా వివరములు

ఇంతకంటే లేని గొప్ప మొదటి బహుమతి

2వ ప్రత్యేక బహుమతి (అన్ని సీరీస్‌కు సమానము)

1వ బహుమతి ఒక్కొక్క సీరీస్

రు. 10 లక్షలు

రు. 2 లక్షలు

రు. 1 లక్ష

ఇంకా అనేక ఇతర ఆకర్షణీయమైన బహుమతులు

డ్రా తేదీ 28-9-74

బహుమతుల మొత్తం: 12312 (10 సీరీస్‌తో)

మొత్తం బహుమతుల సొమ్ము రు. 35 లక్షలు

తమిళనాడు రాఫిల్ టిక్కెట్లు కొనండి

ఒక టిక్కెట్టు ఖరీదు రు. 1/- మాత్రమే

జారీ చేసినవారు: డైరెక్టర్ ఆఫ్ ఇన్‌పర్మేషన్ & పబ్లిక్ రిలేషన్స్, గవర్నమెంటు ఆఫ్ తమిళనాడు మద్రాసు-600009.

ఉత్తరప్రత్యుత్తరాలన్నియు డైరెక్టర్ ఆఫ్ స్మాల్ సేవింగ్స్(రాఫిల్) మద్రాసు-600002 అను అడ్రసునకు మాత్రమే వ్రాయవలెను.

DRAW 28-9-74

ట్రయినింగ్

రెడియోమెకానిక్స్, స్టైపన్‌హూస్టర్స్, టెలిగ్రఫిస్ట్స్, సిగ్నలర్స్, టైర్‌టెస్ అండ్ టెలిఫోన్‌లు కేబుల్స్, ఎలక్ట్రీషియన్, మోటార్ డ్రైవింగ్ కండక్టర్ ఉద్యోగాలకు శిక్షణ యివ్వబడును. వివరాలు 25 పైసల స్టాంపు పంపుము.

A. P. T T College (Recognised) Tilak Road, Tirupati.

హోమియోపతి

హోమియోపతి వైద్య విధానమును తెలుగులో నేర్చుకొనండి. వివరములకు :— ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీస్, (సెకండ్ ఫ్లోర్) 3/186, మౌంట్ రోడ్, మద్రాసు—600002.

EDUCATIONAL

M. A. (External) కర్ణాటక యూనివర్సిటీ ఎం.ఏ. (ఎక్స్‌టర్నల్) నందు చేరండి. పబ్లిక్ పరీక్ష, సోషియాలజీ, ఎకనమిక్స్, పొలిటికల్ సైన్సు/సోషియాలజీకి నోట్సు పంపబడును. ప్రిస్క్రిప్షన్‌కై రు.4ఇంపి, ఫారం పొందండి. National Institute, Dharwar-1

జ్యోతిష్యము

12 నెలలకు జరిగే జాతకఫలితములున్ను నీకు అవసరమైన 3 ప్రశ్నలకు జవాబులు నూ సంక్షిప్తంగా చక్కని కేరళ జ్యోతిష శాస్త్రరీత్యా వివరములు వ్రాసి రు. 2.75కు వి. పి. చేయబడును. ఒక సంవ. నేరు, సుమారు ఎయిరు, పార్టు వ్రాసే స్థలం పూర్తి పేరు అడ్రసు వ్రాయండి. ఎం. షరీఫ్ జ్యోతిష, సాంఘికశాస్త్రతోట, గుంటూరు—1.

కావలెను

ప్రసిద్ధి చెందిన క్రిమిసంహారక మందులకు డీలర్లు. స్టాకిస్టులు కావలెను.

వివరములకు :

బాక్సు నెం. 3154,

C/O ఆంధ్రపత్రిక, విజయవాడ-3.

M.P. CO. PVT. LTD.

కంఫు

మార్కు

లుంగీలు

చేతి రుమాళ్లు

PALAYAKAT COY. PVT. LTD. MADRAS

REGD. TRADE MARK

నేటి కాలం బాలికలు & యువకులు మా లుంగీలనే ధరించుటకు యిష్టపడెదరు.

ఉత్పత్తిదారులు :

మద్రాస్ పళయకాట్ కంపెని ప్రైవేట్ లిమిటెడ్

31, అర్మీనియన్ వీధి, మద్రాస్-600001

57, రంపీద్ర సారణి, కలకత్తా-700001

chari

ఫ్యూయల్ ఇంజక్షన్ పంపు మీ యొక్క ఇంజను హృదయం

దీనిని పూర్తిగా అసలైన మైకో ఫ్యూయల్ ఇంజక్షన్ కాంపోనెంట్స్‌తో సురక్షితముగా నుంచండి

ఎలిమెంట్ — డెలివరీ వాల్వ్ — నాజిల్ — ఫిల్టర్

MICO

LICENCE BOSCH

అనుమతింపబడిన విక్రేత :

శ్రీ అరుణా ఆటోమొబైల్స్

పోస్ట్ బాక్స్ నం. 12 రామదాస్ వీధి కాకినాడ-1. 64

SISTA'S-MICO-3215 TEL

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.

రాజమండ్రి దోపిడి కేసులో నేరస్థుల అరెస్టు

రాజమండ్రి, సెప్టెంబరు 9 : సుట్టుపక్కల వాణిజ్య గ్రామములు, మోతే వాణిజ్య సుందరి అధ్యక్షులు శ్రీ ఆనాల వెంకటలక్ష్మి రామము దారిలో, ఇంటి దోపుకున్న దొంగలు, ఇళ్ళకు దగ్గరలో ఉన్న సుందరపూడి విమానాశ్రయంలోనికి రాంపేట గ్రామంకు చెందిన కొంటకు నాట్యకత్తెలను మోసగించి గొడిపోయిన దోపిడి చేసిన దొంగలు బయటకు చెందిన వారని పోలీసువారికి నేరస్తులు సుట్టుబడిన పిదప తెల్సుకొనియుంది. ఈ రెండు మోసాలు కూడా ఇవివరలో సుట్టుపక్కల ఎంతో సంచలనం కలిగించాయి.

ఒక నొక నేరం దర్యాప్తు చేస్తున్న సందర్భంలో అమలాపురం పోలీసులు, సప్తేందు కాబడిన పోలీసు కానిస్టేబుల్ కరెడ్ల రామకృష్ణను అనుమానంపై అదుపులో తీసుకొని దర్యాప్తు కొనసాగించగా పై రెండు కేసులు లోను ఇతనికి సంబంధం ఉన్నట్లు తెలిసినట్లు తెలిసింది. ఈ కేసు అను దర్యాప్తు చేయడానికి ఒక ప్రత్యేక పోలీసు విభాగం కూడా ఏర్పాటు చేయబడింది.

మార్చి 25 తేదీన రాత్రి సమయంలో ప్రకాశంనగర్ (పట్టణానికి చివరగా ఉన్న ప్రాంతం)లో రిక్షాపేట ఇంటికి వెడుతున్న శ్రీ ఆనాల వెంకటలక్ష్మారావును ఎదుర్కొని, రిక్షా డ్రయివరు కండ్లలో కారంచల్లి, శ్రీ లక్ష్మారావు చేతిపై కత్తితోపొడిచి గాయంచేసి, అతని వద్దనున్న రు 4 వేల చేతినంచిని తీసుకొని పారిపోయిన కేసులో రాజమండ్రికి చెందిన జుత్తుక జయరాం, గుర్రం సుబ్బారావు, నశకుప కీరు, కడియాల కోటేశ్వరరావు, మాపు వెంకటేశ్వరరావులతో కలిసి తాను నేరంచేశానని కరెడ్ల రామకృష్ణ అంగీకరించాడట.

ఏరందరిని అరెస్టు చేశారు. రాజమండ్రి అసిస్టెంట్ పోలీసుసూపరింటెండెంటు శ్రీ జెస్సాల్‌సింగు పర్యవేక్షణలో రాజమండ్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ రామగోపాల్ తమ సిబ్బంది సహాయంతో దర్యాప్తు సాగించారు.

జూలై 20వ తేదీన సప్తేందు కాబడిన రాజమండ్రికి చెందిన అమలాపురం పోలీసు కానిస్టేబుల్ కె. రామకృష్ణ, రామచంద్రరావు అనే అమలాపురంకు చెందిన మరొకవ్యక్తితో తాటిపాక గ్రామం వెళ్ళి, భాస్కర్ల సత్యవతి నాటకబృందాన్ని ఆరోజురాత్రి దోపకాయల పల్లిలో నాటకం వేయడానికి ఒప్పందం కుదుర్చుకొని నాట్యకత్తెలను ఆ రాత్రి టాక్సీలో మధురపూడి విమానాశ్రయం ప్రాంతంకు తీసుకొనిపోయి, వారినికత్తులతో బెదిరించి, వారివద్దనున్న సుమారు 3 వేల రూపాయిల విలువగల చేతిగడియారాలను ఆభరణాలను అపహరించారని ఆరోపణ.

ఈ కేసులతో అమలాపురంకు చెందిన కురసాల చంద్రరావు, ఇళ్ళా రామమోహనరావు (టాక్సీ యజమాని) రాయుడు మోహనరావు (డ్రైవరు) రాజమండ్రికి చెందిన పాముగుల పీరస్వామి, నారపరెడ్డి కృష్ణ కూడా అరెస్టు చేయబడ్డారు. ఈ కేసులతో సంబంధం ఉందని అనుమానింపబడుతున్న మరి కొందరు పరారీలో ఉన్నారని తెలుస్తోంది.

ఈ నేరాలలో సంబంధమున్న వ్యక్తులను అరెస్టు చేయడం పోలీసుశాఖ నిర్వాహక పటిష్టతకు నిదర్శనంగా భావిస్తున్నారు. (స్వ. వి)

—o:o—

తాడేపల్లిగూడెంలో పాల సప్లయిదారుల నిరసన

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 9 :తాడేపల్లిగూడెం పట్టణవాసులకు సైకిళ్లలో పాలను సప్లయి చేసే వర్తకులు నిన్న సమ్మె చేశారు. మునిసిపల్ ఆరోగ్యశాఖ వారు, పాల కల్తీ నేరానికిగాను దాఖలు చేసిన కేసులో, కొండయ్య అనే వర్తకునికి న్యాయస్థానం 6 నెలల జైలు శిక్ష, రూ. 1000 జరిమానా విధించిన కారణంగా, వర్తకసంఘం వారు నిరసనను తెలుపుతూ యీ చర్య తీసుకున్నారు. (స్వ. వి.)

పట్టాలపై తేలిపోయే రైలు: భారతీయ శాస్త్రవేత్త ప్రతిభ

లండన్, సెప్టెంబరు 8: భారతీయ శాస్త్రవేత్త డా: బి. వి. జయసింహ్ నాయకత్వం లోని విశ్వవిద్యాలయబృందంవారు సహజ విశ్వవిద్యాలయంలో పట్టాలను తాకకుండా వాటిపై తేలి పరుగెత్తే రైలు నడిపే పద్ధతి ఒకదానిని కనిపెట్టారు. అయస్కాంత శక్తి సహాయంతో ఈ పని చేయవచ్చునని వారు నిరూపించారు.

దక్షిణ ఇంగ్లండు బ్రైటన్‌లో నలుగురు ప్రయాణికులతో నడిచే టన్ను బరువుగల రైలు బండిని ప్రదర్శనాత్మకంగా ఈ విశ్వ విద్యాలయ బృందం వారు నడిపి చూపారు. ప్రయోగశాలలో నిర్మించిన పార్కంతో "లైనియర్‌మోటారు" సహాయంతో దీనిని నడిపారు. ఆబండికి కదిలే భాగాలేవీ లేవు.

రైలుకు, పట్టాలకు విద్యుదయస్కాంతం ఏర్పాటుచేయడం ద్వారా పట్టాను ఆనకుండా రైలు వాటిపై తేలిపోయినట్లుగా నడుస్తుంది. ఈ విద్యుదయస్కాంతాన్ని పట్టాలకు క్రింద ఏర్పాటు చేస్తారు. దానికి డైరెక్టు కరెంటు సరఫరా చేస్తే అది పట్టాలను ఆకర్షిస్తుంది. ఈ ఆకర్షణ శక్తిని తగు విధంగా ఉంచి పట్టాను అయస్కాంతం తాకకుండా ఉండేవిధంగా ఉంచుతారు. పట్టాకు, అయస్కాంతానికి ఉండే దూరాన్ని కనిపెట్టి, విద్యుత్ సరఫరాను పెంచేందుకు తగ్గించేందుకు తగు సెన్సార్ పద్ధతి ఏర్పాటైంది. ఆ విధంగా రైలుపెట్టె పట్టాకు కొద్ది ఎడంగా ఎప్పుడూ దానిలో పూర్తులేని విధంగా పట్టాల మీద నడుస్తూ ముందుకుపోతుంది.

ఇందులో రాపిడికి, శబ్దానికి అవకాశమే లేదు. అంతా నిశ్శబ్దంగా జరిగిపోతుంది. ఇటువంటి రైళ్ళు నగర మధ్యలో రాకపోకలకు వినియోగించడం ద్వారా శబ్దంగాని వాతావరణ కాలుష్యంగాని లేకుండా చూడవచ్చు. ఆరుగుదల అంటూ ఉండదు. నగరాలలో మోటారు వాహనాలు పరిమితం చేస్తున్న ఈ కాలంలో ఇది చాలా ప్రయోజనకరం కాగలదు. విద్యుత్ వాడకం గూడా పొదుపు చేయవచ్చు. 30 మైళ్ల వేగంతో వెళ్లే బండికి 30 కిలోవాట్లవిద్యుచ్ఛక్తి ఉంటే చాలు

Grams: "TECHNOLOGY" Phone: 38298

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలాజికల్ యూనివర్సిటి, ఆంధ్రప్రదేశ్

కాంప్: కాలేజి ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ & ఆర్కిటెక్చర్ సైఫాబాద్, హైదరాబాద్–28

1974-75 సం.లో బి. ఆర్క్ డిగ్రీ కోర్సు, డిప్లొమా యిన్ అప్లయిడ్ ఆర్ట్స్ మరియు డిప్లొమా యిన్ ఫొటోగ్రఫీలో ప్రవేశములు.

1974—75 విద్యాసంవత్సరమునకు పై కోర్సులలో ప్రవేశములు రాష్ట్ర కలి దత్తర్యు జి. ఒ. ఎం. ఎస్. నెం. 453 విద్యాశాఖ, జనరల్ — అడ్మినిస్ట్రేషన్ (ఎస్ పి ఎస్ — బి) తేది 8—7—1974 మరుగింపు అర్హులనుగా అమలుపరచబడును.

కాలేజి ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ అండ్ ఆర్కిటెక్చర్, సైఫాబాద్, హైదరాబాద్—500028 నందు ఈ క్రింది కోర్సులలో ప్రవేశము కొరకు దరఖాస్తులు స్వీకరించు తేది 17—9—1974 వరకు పొడిగించబడినది.

(1) బి. ఆర్కిటెక్చర్.
(2) డిప్లొమా యిన్ అప్లయిడ్ ఆర్ట్స్
(3) డిప్లొమా యిన్ ఫొటోగ్రఫీ.

బి. ఆర్క్ కోర్సును దరఖాస్తు చేయుటకు ఇంటర్మీడియట్ లేక సమాన పరీక్షలో మాథమాటిక్స్ మరియు ఫిజిక్స్ సైన్సెస్ నందు మొత్తము 50 శాతం లేక అంతకు మించిన మార్కులు సాధించిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేయుట కర్హులు. కాని సెమ్యాలు మరియు సెమ్యాలు చెయుట చెందిన అభ్యర్థులు మాత్రమును ఇంటర్మీడియట్ లేక సమాన పరీక్షలో మాథమాటిక్స్ మరియు ఫిజిక్స్ సైన్సెస్‌నందు 40 శాతం లేక అంతకు మించి మార్కులు సాధించియున్నను దరఖాస్తు చేయుట కర్హులు. కంపార్టుమెంటు పరీక్షలో ఉత్తీర్ణులైనవారు అర్హులుకారు.

డిప్లొమా యిన్ అప్లయిడ్ ఆర్ట్స్ & డిప్లొమా యిన్ ఫొటోగ్రఫీ

ఎస్ ఎస్ సి లేక సమాన పరీక్ష ఉత్తీర్ణులయిన అభ్యర్థులు దరఖాస్తును చెయుట కర్హులు.

దరఖాస్తు ఫారములు మరియు ప్రాస్పెక్టసులు అభ్యర్థన మీద ప్రిన్సిపాల్, కాలేజి ఫైన్ ఆర్ట్స్ అండ్ ఆర్కిటెక్చర్, సైఫాబాద్, హైదరాబాద్—500028 వారినుండి పొందవచ్చును. (పతి అభ్యర్థనలోనూ రిజిస్ట్రార్, జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటి, హైదరాబాద్—500028 పేరు మీద పోస్టు ఆఫీసు హైదరాబాదులోను మార్చుకొనుటకు వీలుగా (ప్రతిదానికి రు 2—00 (క్రాస్డ్ పోస్టల్ ఆర్డరును మరియు స్టాంపు పరిమాణం సుమారు 10 సెం. మీ. X 25 సెం. మీ. సైజు కవరును 1 రూపాయి స్టాంపులు అంటించి చిరునామా వ్రాసినవి పంపవలెను.

రిజిస్ట్రార్.

ఏడుకొండలవాని పూజలు : టెలివిజన్ ద్వారా భక్తులకు ప్రదర్శించే ఆలోచన

తిరుమల, సెప్టెంబరు 9 : తిరుమలలోని శ్రీ వెంకటేశ్వరుని ఆలయాన్ని నిన్నరాత్రి బొంబాయి టెలివిజన్ కంపెనీవారు ప్రయోగాత్మకంగా టెలివిజన్‌లో చూపారు. గర్భగుడిలోని మూల విరాట్టును దూరంగా ఉండి, దేవునివద్ద జరిగే కార్యకలాపాలను చూడడానికి వీలులేని భక్తులకు ఆ కార్యకలాపాలను టెలివిజన్ ద్వారా చూసే విషయాన్ని దేవాలయ నిర్వాహకులు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. తిరుపతిలో టెలివిజన్ ప్రదర్శన జరగడం ఇదే ప్రథమం. ఈ ప్రదర్శన చూసినవారిలో శ్రీ ఎం. అనంతశయనం అయ్యంగార్, తిరుమల తిరుపతి దేవస్థానం అధ్యక్షుడు, స్పెషల్ క్యూటిక్ ఆఫీసర్ ప్రభృతులు ఉన్నారు. (స్వ. వి)

విశాఖ రేవు కార్మికులకు లేబర్ బోర్డుకు మధ్య వివాదం : డిప్యూటీ లేబర్ కమిషనర్ కునివేదన

విశాఖపట్నం, సెప్టెంబరు 9 : 15 వేల టన్నుల గోధుమతో ఆగస్టు 30వ ఇక్కడకు వచ్చిన 'కిమాన్‌చేవ్' నౌక నుంచి గత శుక్రవారంనాటికి 3058టన్నుల సరకు మాత్రం దిగుమతి చేయడం జరిగింది. రేవు కార్మికులు "పని మందగింపు" విధానం అవలంబిస్తున్నందున ఈ జాప్యం జరుగుతోందని తెలుస్తోంది.

లేబర్‌బోర్డు కార్మికులకు కొత్తరేటు నిర్ణయించినదని, దీనివల్ల లోగడ 11 నుంచి 12 రూపాయిలు పొందే కార్మికునికి ఇప్పుడు ఆరు నుంచి 7 రూపాయిలు మాత్రం లభిస్తాయని రేవు కార్మికుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. వి. భద్రం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్మిక సంఘంతో సంప్రదించకుండా ఈ కొత్త విధానం ప్రవేశ పెట్టారని, పని మందగింపు పద్ధతిని అవలంబించిన 24మంది కళాసీలను రేవు లేబర్‌బోర్డు సస్పెండ్ చేసిందని ఆయన ఆరోపించారు.

డాక్ లేబర్‌బోర్డుకు, కార్మిక సంఘానికి వివాదాన్ని హైదరాబాద్ డిప్యూటీ లేబర్ కమిషనర్ పరిశీలనకు నివేదించారు.

ఉచిత నేత్రచికిత్సకు నిధి సేకరణ

చీరాల, సెప్టెంబరు 9: ఉచిత నేత్ర చికిత్స శిబిర నిర్వహణ నిమిత్తం స్థానిక లైన్సు క్లబ్‌వారు శ్రీ వేణుమాధవ్ మిమిక్రీ, ముక్కామల పార్టీవారి లలిత సంగీత కచ్చేరి నిర్వహించారు. సుమారు 15 వేల రూపాయలు సమకూడినట్లు చెపుతున్నారు.

శ్రీ ఎన్. వెంకటస్వామి అధ్యక్షతవహించారు. కార్యదర్శి శ్రీ రావుల శివప్రసాద్ అహూతులకు స్వాగతం తెలియజేశారు.

శ్రీ జె. శివరామప్రసాద్ వేణుమాధవుని పరిచయం చేశారు. (స్వ. వి.)

యువతీ,యువకుల హృదయస్పందనల్ని అతిరమణీయంగా చిత్రించిన చిత్రం!



ధనవంతులు గుణవంతులు

సెప్టెంబర్ 13 విడుదల!

బిలాత్మారమ్మా! పూతేనా? దిలీప్‌కుమార్ సూర్యకళ ఫిర్ కబ్ మిలోగే కలి

సంగీతం: R.D. బర్మన్

అందించు: నవరంగ్ మూవీస్ రిలీజ్

ప్రొడ్యూసర్: శ్రీరమణి మోహన్‌రావు

ఐక్య పరిశోధన కనుగొన్నది విప్లవాత్మకమైన అన్ని దగ్గులు గొంతు బాధల నివారణ కోసం కొత్త ఎక్స్ ఫార్ములా 44 కఫ్ డిస్క్!



మోడీ పర్సింగ్‌లో జీవితం శోభాయమానం



మోడీపన్స్ — ఘుంచినై లాన్, పాలిస్టర్ దారాలతో

మోడీ రయాన్, మోడీ సిల్క్ — నాణ్యమయిన చీరలు, షర్టులకు

ఈ క్రింది మోడీ ఫ్యాబ్రిక్స్ రిటెయిల్ షో రూములవద్ద లభించును. (1) మెస్సర్స్: మోడీ ఫ్యాబ్రిక్స్ రిటెయిలర్ షో రూము రేసీ హైదరాబాద్ క్లబ్ ఎదుట, బషీర్‌బాగ్, హైదరాబాద (2) మెస్సర్స్: జిఫోర్, సుభాష్ రోడ్, సికింద్రాబాద్. ఏజెంట్లు : మెస్సర్స్ : వి. ఎస్. ఫ్యాబ్రిక్స్ సివిల్స్ యూనిఫారాలు జుబారు, సికింద్రాబాద్. మోనోసెంట్స్: మెస్. మోడీ ఫ్యాబ్రిక్స్ హోలసేల్ డీలర్, టోడార్ బజార్, సికింద్రాబాద్.